# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17, డిసెంబర్ 2024 | 16 పేజీలు




## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్2 పరీక్షలు



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో ఆది, సోమవారాల్లో నిర్వహించిన గ్రూప్2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 56 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 26,977 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటిరోజు 13,273 మంది హాజరయ్యారు.

16లో...



## రైతు భరోసా
# ఎన్ని ఎకరాలకు ఇస్తారో..?

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత అప్పటి ప్రభుత్వం రైతు భరోసా కింద ప్రతియేట వర్షకాలం, వేసంగి పంటలకు ఎకరాన 5వేలు మొదటి దఫా, 5వేలు రెండోవ దఫా ఇవ్వడం జరిగింది. ఈ రైతు భరోసాను కొంత మంది నాయకులు, అధికార యంత్రాంగం తప్పుదోవ పట్టించి, రియల్ ఏస్టేట్ కింద అమ్ముడుపోయి, ఇండ్ల నిర్మాణాలు జరిగిన భూములకు సైతం గుట్టలు, కొండలు, బండరాళ్ల భూములకు సైతం కోట్లాది రూపాయలు రైతు భరోసా కింద కొల్లగొట్టిన ఘనులు ఈ రాష్ట్రంలో కోకొల్లలు. కరీంనగర్ జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి గుట్టలను సైతం వదలని అనకొండలు, పాస్‌బుక్‌లు సృష్టించుకుని, కొట్ల రూపాయలు కొల్లగట్టిన రైతు భరోసా చరిత్ర మనకు నిలువెత్తు దర్పణంగా కనిపిస్తుంది.

2లో..



2లో...

## సీఎం కప్ పోటీలతో వెలుగులోకి క్రీడాకారులు

### జిల్లా క్రీడాకారులు రాష్ట్ర పోటీల్లో సత్తా చాటాలి

కరీంనగర్,ప్రభాతవార్త: చీఫ్ మినిస్టర్స్(సీఎం)కప్ 2024 పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని మెరికల్ లాంటి ఎందరో క్రీడాకారులు వెలుగులోకి వస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రారంభించిన సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా ఎదిగి జిల్లా పేరును నిలుపాలని సూచించారు.

## ఏసీబీకి చిక్కిన ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి

2లో..

### రూ.4,500 లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ



మెట్‌పల్లి, ప్రభాతవార్త: మెట్ పల్లి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి మహమ్మద్ హాఫీజుద్దీన్ మామిడి కలప రవాణా నిమిత్తం ఎన్ ఓ సి జారీ చేయడానికి మెట్ పల్లి పట్టణంలో ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం రూ. నాలుగువేల అయిదు వందలు లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ, బాధితుడి కథనం ప్రకారం..రాజన్న సిరిసిల్ల జిల్లా, గాంబిర్రావుపేట మండలం, గజసింగవరం గ్రామానికి చెందిన పల్లపు నరేష్ అనే వ్యక్తి కథలాపూర్ మండలం ఇప్పపెళ్లి గ్రామం నుండి ఖీమామిడి కలపనుఖికామా రెడ్డికి వాహనంలో తరలించడానికి ఆన్లైన్‌లో నమోదు చేసి, రుసుం చెల్లించాడు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారమార్గం చూపాలి

### - ప్రజావాణి ఫిర్యాదులు 17 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి కలసి స్వీకరించారు.



2లో..

# రైతుభరోసా ఎన్ని ఎకరాలకు ఇస్తారో..?

మొదటి పేజీ తురువాయి..

అప్పుడు జరిగిన అనర్ధాలను మరోమారు పునరావృతం కాకుండా, సంవత్సర క్రితం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతు భరోసా కింద ఎకరాన 15వేల రూపాయలు ఇస్తామని, రైతాంగానికి భరోసా ఇవ్వడంతో రైతులు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం గడిచిపోవడంతో, రైతులకు ఇవ్వవల్సిన రైతు భరోసా ఒక రబీ సీజన్, ఒక ఖరీఫ్ సీజన్ రైతులకు ప్రతిఫలం దక్కకుండా పోయింది. దీనితో రైతుల్లో ఈ పథకం ఉంటుందా..? ఉడిపోతుందా..? అన్న చర్చల్లో రైతులు ఆరు మాసాలుగా మునిగి తేలిపోయారు. రైతు భరోసా ఉంటుందని, అర్హులైన నిజమైన రైతులకు సాగవుతున్న భూములను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ఫసల్‌కు ఎకరాకు 7500 రూపాయల చొప్పున, సంవత్సరానికి 15000 రూపాయలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ యంత్రాంగంతో కసరత్తు చేస్తుంది. అప్పటి ధరణి పట్టాపాస్‌బుక్‌ను పక్కన పెట్టి ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న భూమాత పట్టాపాస్‌పుస్తకం ద్వారా ప్రతి రైతుకు రెండు గుంటలు మొదలుకుని, ఏడు ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలా..? 10 ఎకరాల వరకు లిమిట్ పెట్టాలా..? అన్న విషయాన్ని క్యాబినేట్ సబ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ అంశంపై సన్న, చిన్న కారు రైతులతో పాటు వ్యవసాయ కమిటీల నిపుణులతో సామాజిక పరమైన పెద్దలతో అభిప్రాయ సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం తలమునకలు అవుతుంది.



రైతు భరోసాలో రైతాంగం వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయ సేకరణలో ఎక్కువ శాతం మంది పరిమితి పెట్టాలని ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులకు ఐఏఎస్, ఐపిఎస్, ఇండస్ట్రియలిస్ట్‌లకు రైతు భరోసా ఇవ్వకుడదని, సర్వత్ర రాష్ట్ర వ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తుంది. సోమవారం సాయం త్రం రాష్ట్ర క్యాబినేట్ బేటిలో రైతు భరోసాపై ఒక నిక్శ్చితమైన నిర్ణయం తీసుకుని, నిబంధనల మేరకు ఈ పథకాన్ని ఈ రబీ సీజన్‌లోనే అమలు చేస్తారని రైతాంగం కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు.

# సీఎం కప్ పోటీలతో వెలుగులోకి క్రీడాకారులు





మొదటి పేజీ తురువాయి..

క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి చాంపియన్గా ఎదిగి జిల్లా పేరును నిలుపాలని సూచించారు.అనంతరం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని అందులో భాగంగానే సీఎం కప్ క్రీడలను పంచాయితీ స్థాయి నుంచి నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామం నుంచి ప్రపంచానికి విజేతల రూపకల్పన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలను నిర్వహిస్తుందన్నారు. త్వరలోనే క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు నూతన క్రీడా పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, జూడో, బేస్ బాల్, అర్చురి పోటీల్లో మొదటి రోజు నిర్వహించగా సుమారు 2000 మందికి పైగా క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో క్రీడలకు తలమానికంగా కరీంనగర్ జిల్లా నిలుస్తుందన్నారు. సీఎం కప్ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ రన్నింగ్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, ఉపాధ్యక్షుడు తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పేట అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, ఎండి యూనిస్ పాషా, సొల్లు సారయ్య, అంతటి శంకరయ్య, ఎస్ సారయ్య వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచులు, మేనేజర్లు ,మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 17, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## ఏసిబికి చిక్కిన
# ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి

మొదటి పేజీ తురువాయి..





మెట్ పల్లి, ప్రభాతవార్త: మెట్ పల్లి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి మహమ్మద్ హాఫీజుద్దీన్ మామిడి కలప రవాణా నిమిత్తం ఎన్ ఓ సి జారీ చేయడానికి మెట్ పల్లి పట్టణంలో ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం రూ. నాలుగువేల అయిదు వందలు లంచం తీసుకుంటుండగా..ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి పట్టుకున్నారు.ఏసీబీ డీఎస్పీ,బాధితుడి కథనం ప్రకారం..రాజన్న సిరిసిల్ల జిల్లా, గాంబిర్రావుపేట మండలం,గజసింగవరం గ్రామానికి చెందిన పల్లపు నరేష్ అనే వ్యక్తి కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామం నుండి ఖిమామిడి కలపనుఖికామారెడ్డి కి వాహనంలో తరలించడానికి ఆన్లైన్ లో నమోదు చేసి,రుసుం చెల్లించాడు. కాగా కథలాపూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి పదవీవిరమణ పొందగా.. మెట్ పల్లి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారికి అదనపు బాధ్యతలు ఇవ్వడంతో ఎన్ ఓ సి పై సంతకం కోసం నరేష్ హాఫీజుద్దీన్ ను ఆశ్రయించాడు.హాఫీజుద్దీన్ సంతకం కోసం రూ.10 వేలు లంచం డిమాండ్ చేశాడని,లేదంటే కలప రవాణా చేయనివ్వ అని అనడంతో, మొదట రూ.5 వేలు నగదు చెల్లించానని, మిగతా రూ.4,500/ లకు ఒప్పందం కుదుర్చుకుని,ఏసీబీ అధికారులను ఆశ్రయించానని నరేష్ తెలిపాడు.డబ్బులు చెల్లిస్తానని హాఫీజుద్దీన్ కు బాధితుడు నరేష్ ఫోన్ చేసి ఎక్కడకు రమ్మంటారని అడగగా.. మెట్ పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట లో అద్దె నివాసానికి పిలిచాడు.బాధితుడు నరేష్ ఎన్ ఓ సి పై సంతకం కోసం రూ.4500/చెల్లిస్తుండగా ఏసీబీ అధికారులు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి హాఫీజుద్దీన్ ను పట్టుకుని అరెస్ట్ చేశారు.

# రిజర్వేషన్లకై ఎదిరి చూపు...స్పెషల్ పాలనతో ఇక్కట్లు

### గ్రామాల్లో ఎక్కడ చూసినా స్థానిక సంస్థల ఎన్నికల చర్చలు
### గెలుపు వ్యూహాలపై కసరత్తు ప్రారంభించిన ప్రధాన పార్టీలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో పరిపాలన కుంటుబడింది. స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, వారంలోని పనిదినాల్లో స్పెషల్ ఆఫీసర్లు కేవలం కొన్ని గంటల పాటే గ్రామాల్లో హాజరు అవుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. వారి శాఖాపర విధులు పూర్తి చేసుకున్న తరువాత మాత్రమే గ్రామాల వైపు ఏదో మొక్కుబడిగా దృష్టి సారిస్తున్నారు. ఒక్క పంచాయితీ కార్యదర్శి మాత్రమే పూర్తి స్థాయిలో గ్రామ బాగోగులు చూస్తున్నారు. ఇక గత కొద్ది రోజుల నుండి స్థానిక ఎన్నికల రిజర్వేషన్లకై చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎదిరిచూస్తున్నారు. ఏ గ్రామంలో చూసిన ఇదే రిజర్వేషన్లపై జోరుగా చర్చలు చేస్తున్నారు. మొన్నటి కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా జనాభా ప్రాతిపదికన, కులాల వారిగా వివరాలు సేకరించి కంప్యూటర్లలో నిక్షిప్తం చేసే పనిలో అదికారులు నిమగ్నమయ్యారు. రిజర్వేషన్లు అనుకూలంగా రావాలని ప్రధాన పార్టీలు ఎదిరిచూస్తున్నాయి. ప్రధాన పార్టీలు ఎవరి పావులు వారు కదిపే పనిలో ఉన్నారు. ఆరు గ్యారంటీల హామీల అమలు అంశాన్ని కాంగ్రేస్ పార్టీ ప్రజల్లోకి తీసుకువెళ్ళి వీలైనన్ని సీట్లను సాధించే పనిలో ఉన్నారు. ఇక గత పది సంవత్సరాల పరిపాలనలో సాధించిన విజయాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్ళి బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారులను పోటీలోనికి దింపి సీట్లను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే మండల, గ్రామస్థాయిల్లో ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకోవాలని ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ఇక భారతీయ జనతా పార్టీ స్థానికంలో ప్రధానంగా యువతను బరిలోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లకై ఎదిరి చూసే వారు జనవరి మొదటి వారం వరకు ఎదిరి చూడాల్సిందేనని, అప్పటి వరకే ప్రక్రియ పూర్తి కాబోతుందని సమాచారం. సంక్రాంతి కానుకగా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో ఉన్న కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండబోతాయా ? లేదంటే కొత్త సమగ్ర సర్వే ప్రకారంగా రిజర్వేషన్లు ఉండబోతాయా అనే చర్చలు గుప్పు మంటున్నాయి. మొత్తానికి రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎవరికి తోచినట్టు వారు రిజర్వేషన్లపై ఊహగానాలు చెబుతున్న వైనం మండల ప్రజలను కొంత అయోమయంలో పడేస్తున్నాయి.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్

బుగ్గారం ప్రభాతవార్త 16:



డిసెంబర్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో జడ్పీహెచ్ఎస్ మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి భూమయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి ,చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ డిస్టిక్ కోఆర్డినేటర్ భూమేష్ , యువజన నాయకులు సుంకం ప్రశాంత్ చీఫ్ గెస్ట్ గా ఎస్ వెంకటేశ్వర్లు ఎంఈఓ విచ్చేసి క్రీడలను ప్రారంభించారు, క్రీడా పోటీల్లో అనంతరము ముఖ్య అతిథులు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు, పోటీల్లో వాలీబాల్ ప్రథమ బహుమతి బుగ్గారం, ద్వితీయ బహుమతి చిల్వకోడూర్ గెలుచుకుంది, కబడ్డీ ప్రథమ బహుమతి గుంజపడుగు, ద్వితీయ బహుమతి,లోత్తునూర్ గెలుచుకుంది, పరుగు పందెం లో వినయ్, అభినయ్,సాయి వర్ధన్, విజేతలుగా నిలిచారు,గెలుపొందిన బుగ్గరం మరియు గుంజడుగు జట్టుల కు స్పోర్ట్స్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ మారం గణేష్, పిఈటి రవితేజ, హరీష్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు.

## ఒడిస్సా కార్మికులకు పాత బట్టల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని ఎల్ఎంఎన్ ఇటుక బట్టీలలో ఒడిస్సా కార్మికులకు టిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్ పాత బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఎంఎన్ ఇటుక బట్టీలలో బట్టలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇళ్లలో సైజులు సరిపోకుండా పక్కకు పెట్టిన బట్టలు పడేయకుండా అందించాలని కోరారు. ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఒడిస్సా కార్మికులకు, వారి పిల్లలకు బట్టలను అందించాలని, అందించే వారు తమను సంప్రదించాలని కోరారు.

## నృసింహాలయంలో అభిషేకం

ధర్మపురి ప్రభాతవార్త:



ధనుర్మాస ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో సోమవారం స్వామివారికి పంచోపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హారతి , మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణి

ఎండపల్లి, ప్రభాతవార్త:



అభాగ్యులకు అండగా సేవే మార్గంగా ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిమాన సంఘం సేవా కార్యక్రమాల్లో దూసుకు పోతున్నారు,మండలంలోని గుల్లకోట గ్రామంలో. అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమర గోండ సత్య నారాయణ గౌడ్ ఆద్వర్యంలో అభాగ్యులకు అండగా ఆడ్లూరి అంటూ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు, దుప్పట్లు అందుకున్న పేదలు చిరునవ్వులు చిందిస్తు దివిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పొన్నం సత్తయ్య,వనం లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణి

పెగడపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలలో భాగంగా జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనటానికి ఎంపికైన పెగడపల్లి మండలానికి చెందిన 105 మంది క్రీడాకారులకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు చెట్ల కిషన్ రూ. 25 వేల విలువగల స్పోర్ట్స్ టీ షర్ట్ లను హైస్కూల్లో ఎంపీడీవో శ్రీనివాస్, హెచ్ఎం లలిత చేతుల మీదుగా సోమవారం వితరణ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో, టీ షర్ట్లు అందించిన చెట్ల కిషన్ లను పిఈటి రమేష్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యాయులు లింగంపల్లి లచ్చయ్య, కొత్తపల్లి లచ్చయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్, అధికార ప్రతినిధి పూసాల తిరుపతి, నాయకులు కడారి తిరుపతి , చాట్లా ప్రశాంత్, వడ్లూరి ప్రవీణ్ కుమార్, మందపల్లి అంజయ్య, ముదిగంటి పవన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి మల్యాల ఎల్లయ్య, వంశీధర్ రావు, గర్వంద రమేష్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లేడీస్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్జీ 2 ఎన్‌సిఓఎ క్లబ్‌లో లేడీస్ క్లబ్ సభ్యులకు సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు బాల్ త్రో, బాంబ్ ఇన్ సిటీ, బాల్ క్యాచింగ్, క్రాస్ ద లైన్ తదితర ఆటల పోటీలు చేపట్టారు. ఈ పోటీలలోమహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి 23వ తేదీన సింగరేణి దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో జరిగే ప్రధాన వేడుకల్లో ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, ఎన్‌సిఓఎ క్లబ్ లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గొర్లమంద పైకి దూసుకెళ్లిన బైక్

**-ఐదు గొర్లు మృతి,దగ్ధమైన బైక్**

వెల్గటూర్, ప్రభాత వార్త డిసెంబర్16:



మండలంలోని స్థంభం పల్లి స్టేజి వద్ద గొర్ల మంద పైకి బైక్ దూసుకెళ్లి అయిదు గొర్లు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని రాం నూర్ గ్రామానికి చెందిన రమేష్ అనే యువకుడు రాయపట్నం నుండి వెల్గటూర్ వైపుకు వస్తుండగా స్థంభం పల్లి స్టేజి వద్ద రోడ్డు పక్కన నీళ్ల తాగుతున్న పెగడ పల్లి మండలానికి చెందిన బండారి మల్లేష్ కు. చెందిన గొర్ల మంద పైకి బైక్ వేగంగా దూసుకెళ్ళడం తో అయిదు గొర్లు మృతి చెందాయి.మరో అయిదు గొర్లు తీవ్రంగా గాయ పడ్డాయి.ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు స్వల్ప గాయాలతో బయటపడినప్పటికీ అతని పల్సర్ బైక్ పూర్తిగా మంటల్లో కాలిపోయింది.ఈ ప్రమాదంలో మంటలు చెలరేగి బైక్ పూర్తిగా దగ్ధమవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.గొర్లు చనిపోవడంతో తనకు వేల రూపాయలు నష్టం చేకూరిందని బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.

## భార్య మృతికి కారణమైన భర్తకు పదేళ్ల జైలు శిక్ష

**-రూ.లక్ష జరిమానా**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

భార్య మృతికి కారణమైన భర్తకి పదేళ్ల జైలు, రూ. లక్ష జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత సోమవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కడారి రాజశేఖర్ అను వ్యక్తి భార్య కడారి భాగ్యను అనుమానంతో చితకబాదగా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 12వ తేది 12వ నెల 2020 సంవత్సరంలో ఆసుపత్రిలో మృతి చెందినట్లు తెలిపారు. ఇట్టి సంఘటనపై అప్పటి ఎల్లారెడ్డిపేట సీఐ బన్సిలాల్ కేసు నమోదు చేసి రాజశేఖర్‌ను రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినట్లు వివరించారు. కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్,సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్‌లు కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నింధితుడైన కడారి రాజశేఖర్‌కు పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించినట్లు ఎస్పీ ప్రకటనలో పేర్కొన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవ్వరు శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అంతర్‌రాష్ట్ర దొంగ పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని రేణుకా వైన్స్‌లో జరిగిన దొంగతనం కేసులో అంతర్ రాష్ట్రానికి చెందిన బీరప్పగారి హరీష్‌ను మండల కేంద్రంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఆదివారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఇదే కేసులో చెప్యాల నర్సింలును ఇదివరకే అరెస్టు చేయగా, మరొక్క వ్యక్తి హరీష్‌ను పట్టుకున్నట్లు వివరించారు. గత పదవ నెలలో రేణుకా వైన్స్‌లో పర్మిట్ రూం వెనుకభాగం నుండి షటర్ తెరచి వైన్స్‌లోని రూ. 10వేల నగదు, ఒక మొబైల్, నాల్గు ఫుల్‌బాటిల్స్ గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు వెల్లడించారు. ఫిర్యాదు మేరకు దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో పూదరి ఐలయ్య అనే గీత కార్మికుడు తాటి చెట్టుపై నుంచి కింద పడటంతో తీవ్ర గా యాలు అయ్యాయి. వృత్తి రిత్యా సోమవారం తాటి చెట్టు ఎక్కుతుండగా, ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి కింద పడిపోగా, కలు, చెయ్యి విరిగాయి. గమనిం చిన స్థానికులు ప్రభు త్వ ఆసుపత్రికి తరలిం చగా చికిత్స పొందు తున్నాడు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రావు, గ్రామస్తులు కోరారు.

# ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని నాగులపేట్ గ్రామంలోని నాగాలయంలో అష్టాదశ కలశ శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవం గూడెం గురుస్వామి చక్రవర్తులు పురుషోత్తమచారి, ఆలయ అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్‌శర్మల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఆలయ ఆవరణలో గణపతి, సుబ్రహ్మణ్య, శ్రీఅయ్యప్ప స్వామి ఉత్స మూర్తులకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు చేపట్టారు. నాగాలయ ఆలయం అయ్యప్పస్వాముల శరణుఘోష అయ్యప్ప స్వామి నామస్మరణతో మారు మ్రోగింది. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దంపతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ల సత్యనారాయణలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గురుస్వాములు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

**యెఖీన్‌పూర్‌లో...**

పట్టణంలోని అనుబంధ గ్రామమైన యెఖీన్ పూర్ గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, బన్న రాజేష్, జాగిలం భాస్కర్, ఎర్ర శంకర్ పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



## వైభవంగా గుంటి పెరుమాండ్ల జాతర మహోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని తాళ్లచెరువు కట్ట కింద గల అతిపురాతనమైన ఆలయం గుంటి పెరుమాండ్ల ఆలయ జాతర మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, స్వామి మూలవిరాట్టుకు ఆలయ అర్చకులు చింత సునీల్ స్వామి ఫల పంచామృతాభిషేకాలు జరిపించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగించారు. కాంగ్రెస్ నాయులు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ నాయకులు సురభి నవీన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆదిశేషువర్ధన్, శ్రీచరణ్, చింత సురేష్, పీతాంబర్, ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక

**-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఆల్ ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులను నిష్ణా తులైన అధ్యాపకులచే విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీద్ ఇవ్వడంతో విద్యా ర్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్త మంగా ఎదుగుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా అద్వితీయమైన ప్రతిభతో అద్భుతాలు సృష్టిస్తున్నారని అన్నారు. గణితశాస్త్రం సీనియర్ విభాగంలో తొమ్మిదో తరగతికి చెందిన యోగేష్ ప్రథమ స్థానంలో నిలువగా సైన్స్ విభాగంలో గోపతి త్రిలోచన్ వర్మ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపీ కావడం అభినందనీయమన్నారు. గతేడాది ఇదే పాఠశాలకు చెందిన పూజా శ్రీ అనే విద్యార్థిని సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసు కొని జపాన్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వం చదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## ఇద్దరికి వెలుగులు ప్రసాదించిన నేత్రదాత బూర సదానందం

ఓదెల ప్రభాతవార్త:



నేత్రదానమే మహా ధానమని ఇద్దరి అందులకు చూపులు ప్రసాదిం చవచ్చని ఓదెల గ్రామస్తులైన బూర సదానందం మృతి చెందగా,. అతని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చని, మృతుని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి అవగాహన కల్పించారు. దీనితో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించగా, భీష్మా చారి ఆధ్వర్యంలో మృతుని నేత్రాలను లిజుశి టెక్నీషియన్ ప్రదీప్ సేకరణ చేసి హైదరాబాద్ లోని ఐ ఇనిస్టూట్ కు తరలించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి బూర మధురమ్మ కూతుర్లు అల్లుండ్లు అమిదాల రమేష్‌రాజేశ్వరి,సింగని కళావతి, కుడికాల స్వరూపకుమార్‌ను మరియు సహకరించిన సింగని నర్సిం హులు, ఆమిదాల కిషన్ లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పృథ్వీరాజ్ ,మండల కార్యదర్శి మల్లేశం, క్యాతంవెంకటేశ్వర్లు. డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు.మేర్గు సారంగం బైరి.వినోద్ సింగాణి సాయికిరణ్ తదితరులు అభినందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

## ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతనమైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఆలయ అర్చకులు బీర నంది నరసింహాచారి శ్రీగోదాదేవి అమ్మవారి మొదటి పాశురంను వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ విక్రమ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నర్సయ్య, భక్తులు ఎతిరాజం నర్సయ్య, గొడిశె రాములు, కోటగిరి నరేష్, జక్కుల ప్రసాద్, బొమ్మ రాజేశం, తనుగుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కలిసిన మాజీ మంత్రివర్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ శాసన సభ్యులు మరియు శాసనమండలి సభ్యుల సంఘం తరపున వినతి పత్రం ఇచ్చిన మాజీ మంత్రులు మరియు శాసనసభ్యులు అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నీ కలిసి మాజీ మంత్రి గొడిశేల రాజేశం గౌడ్ అసెంబ్లీ ప్రాంగణంలో మాజీ శాసన సభ్యుల మరియు మాజీ శాసన మండలి సభ్యుల సమస్యల పై వినతి పత్రం సమర్పించారు. ఇట్టి విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మాజీ శాసన సభ్యులు మరియు మాజీ శాసనమండలి సభ్యుల సంఘం తరఫున వచ్చిన వినతి పత్రంపై సానుకూలంగా స్పందించడం జరిగింది. ముఖ్య మంత్రిని కల్సిన వారిలో సుద్దాల దేవయ్య కోడూరి సత్యనారాయణ గౌడ్, ఆరేపల్లి మోహన్ మరియు పెద్దపల్లి శాసనసభ్యులు "విజయ రమణ రావు ఉన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కాసర్ల అనంత రెడ్డి మృతి పట్ల సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు మౌనం పాటించారు. అనంతరం న్యాయవాదులు సంతాపం సూచకంగా విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయ వాదులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి పనులకు ఆర్థిక సాయం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్ప ఆలయంలో రూ. 60లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు పలువురు ఆర్థిక సాయం అందజేశారు. ఆలయ నిర్మాణానికి కోరుట్ల పట్టణానికి చెందిన అయ్యప్ప దీక్షాపరులు, స్నేహశీలి కట్టెకోల జనార్దన్-జయలక్ష్మీ రూ. 21వేల 116, ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ నడికట్ల సంతోష్‌కుమార్- మధుశ్రీ దంపతులు రూ. 25వేల 116లు ఆర్థికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రీడ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన సీఎం కప్ పోటీలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద స్టేడియంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్పు పోటీల నిర్వహిస్తున్నామని తెలిపారు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసంతోపాటు క్రీడల వల్లే మేదస్సు పెరుగుతుందని ఆటలో రానిస్తే ఆరోగ్యంతో పాటు మేదస్సు వస్తుంది అని క్రీడల్లో విద్యార్థులు పాఠశాలతో పాటు గ్రామ స్థాయి నుంచి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తేవాలని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు కబడ్డీ ఖోఖో వాలీబాల్ అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి రామ్ చందర్ ఎంపిడిఓ రమాదేవి ఎంఈఓ వాసం భీమయ్య ఎంఈఓ గాయత్రి డివైఎస్ఓ కే రవికుమార్ మున్సిపల్ కమిషనర్ బి చిరంజీవి స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్ చెట్పల్లి సుధాకర్ పీటీలు విష్ణు ప్రసాద్ అజయ్ కృష్ణ ప్రసాద్ కోటేష్ వేణు శశి విజ్ఞాన్ పిల్లలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

### ఎస్.టి.యు టీఎస్

### జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని ఎస్.టి.యు (టి.ఎస్) ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఏడవ రోజు సోమవారం దీక్ష శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లు నెరవేరే వరకు వారికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు (టి.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, రిటైర్డ్ ఎం.ఈ.ఓ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

### కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన

తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తూ



అన్యాయానికి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని వింగ్ల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

### -జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలో స్వామి వివకానంద మిని స్టేడియంలో సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్ మరియు కౌన్సిలర్ లతజగన్ మరియు చెట్టు పెల్లి సుధాకర్, పీటీలు, విష్ణు ప్రసాద్, అజయ్, కృష్ణ ప్రసాద్, కోటేష్, వేణు, శశి, విజ్ఞాన్, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్2 పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడా ఎలాంటి అవాంతరనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా 35 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 10,907 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 10,496 మంది హాజరయ్యారు. ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 10,319 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బేకరీ యజమానికి రు.5,000 జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కుళ్లిపోయిన కోడిగుడ్లు, బూజుపట్టిన బ్రెడ్, ఇతర ఆహార పదార్థాలు విక్రయిస్తున్న బేకరీ యజమానికి మున్సిపల్ అధికారులు రు.5000 జరిమానా విధించారు. జగిత్యాల కొత్త బస్టాండ్ ఔట్ గేట్ ఎదురుగా ఉన్న బాబా సాయి బేకరీ పై ఫిర్యాదు రావడంతో మూడు రోజుల క్రితం మున్సిపల్ అధికారులు సోదాలు నిర్వహించారు. బేకరీ ఐటమ్ తయారు చేసే వంటశాల పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడంతో పాటు కుల్లి పోయిన కోడిగుడ్లు, కేకులు, బ్రెడ్ కు వాడే ఆహార పదార్థాలు కాలం చెల్లినవి ఉండడంతో మున్సిపల్ అధికారులు బేకరీని సీజ్ చేసి నిర్వాహకునికి నోటీస్ ఇచ్చారు. సోమవారం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేశ్వర్ రెడ్డి రాములు సదరు బేకరీ యజమానికి రు. 5000 జరిమానా విధిస్తూ మరోసారి ఇలాంటి తప్పు జరగకుండా చూడాలని హెచ్చరించారు. జగిత్యాల పట్టణంలో ఆహార పదార్థాలు విక్రయించే హోటల్లు, రెస్టారెంట్లు, బెకరీ లు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేయాలని లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజలందరూ సుఖశాంతులతో పరిఢవిల్లాలి

### -మంథని మాజీ ఎమ్మెల్యే

మహదేవపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రజలందరూ సుఖశాంతులతో పరిఢవిల్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బెగులూర్లో మల్లిఖార్జున స్వామి బోనాల జాతరలో సోమవారం పుట్ట మధూకర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా మల్లిఖార్జున స్వామికి బోనాన్ని సమర్పించుకొని పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ పుట్ట మధును శాలువతో ఘనంగా సత్కరించారు.



# పేద యువతుల వివాహానికి చేయూత

### - ఒక్కొక్కరికి రూ.14 వేల విలువైన వస్తువుల వితరణ

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలో ముగ్గురు పేద యువతుల వివాహానికి శ్రీ సత్యసాయి సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో చేయూతనందించారు. జగిత్యాల జిల్లా మేడిపెల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గాజూరి విజయలక్ష్మి కీ.శే. శ్రీనివాసాచారి కూతురు అశ్విని, రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన అట్కాపురం రాజన్న రాజవ్వ ల కూతురు ప్రవళిక, జగిత్యాల పట్టణానికి చెందిన పేరాల గంగాధర్ రాధ ల కూతురు నిఖిత ల వివాహం నిశ్చయమైంది. వారి కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యం పరంగా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడంతో వారి బంధువులు వీలైన సహాయం చేయాలని శ్రీ సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనితో శ్రీ సత్యసాయి సేవా సమితి వారు భక్తులకు సమాచారం అందించండంతో స్పందించిన గోగుల శశిధర్దీప్తి, వూటూరి భాస్కర్ గంగ, వడ్ల మురళి సుమ, గుండ రాజశేఖర్ అర్చన, చిటుమల్ల లక్ష్మి నారాయణజయశ్రీ, చౌడారపు శ్రీనివాస్శైలజ, బట్టు రాజేందర్ శ్రీలత లు అమ్మాయిల వివాహనికి కావలసిన ముఖ్య వస్తువులు ఒక్కొక్కరికి రూ.14 వేల విలువ గల వస్తువులు బంగారు మంగళ సూత్రం, వెండి మెట్టెలు, పెళ్లి చీర, మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం, చెంబు, స్టీల్ బిందె, ప్లేట్లు, గ్లాసులు తదితర వస్తు సామాగ్రి తో పాటు, 25 కేజీల బియ్యం ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, ఎర్ర సత్తయ్య , గుండ రాజశేఖర్, వూటూరి భాస్కర్ ,గోలి రాజేశ్వర్ రెడ్డి, అమనగంటి నాగభూషణం, మామిడాల చంద్రయ్య , గందె శ్రీకంత్, గట్టు రాజేందర్, గూడూరు మురళీధర్ రావు, జైశెట్టి రాజ్ కిషన్, ఠాకూర్ నారాయణ్ సింగ్, ఎర్రోజుల రాజశేఖర్, మహిళా సభ్యులు జయశ్రీ , శ్రీలత, అర్చన, గ్రామస్థులు రత్నాకర్ రావు, ముబారక్ , పిప్పరి అనిత ,బర్ల అర్చన లు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఢిల్లీ లో ఎంపి ధర్మపురి అరవింద్ కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త



జగిత్యాల మండలం రూరల్ గ్రామం అంతర్గాం నుండి నేషనల్ హైవే విస్తరణలో భాగంగా అంతర్గాం వద్ద హై లెవెల్ బ్రిడ్జి అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరారు జగిత్యాల నుండి చలిగల్ సింగరావుపేట్ ఇటిక్యాల వెళ్ళే జాతీయ రహదారి లో లో లెవెల్ వంతెనలు ఉండడం వల్ల వర్షాలు కురిసిన సందర్భంలో ప్రజల రాకపోకలకు రవాణా కు ఇబ్బందిగా మారిందని నిజామాబాద్ జగదల్పూర్ జాతీయ రహదారి నేషనల్ హైవే అనంతారం గ్రామం వద్ద నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని జగిత్యాల నుండి పోలాస రహదారిలో తిప్పన్నపేట పోలాస గ్రామాల మధ్యలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దానిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి నిధులు మంజూరు చేసి డివైడర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీ నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు

# నిరుపయోగంగా సమీకృత మార్కెట్

- షెడ్లు కోట్లు పెట్టి నిర్మించారు లక్షణంగా వదిలేశారు
-రోడ్లపైనే కూరగాయలు అమ్మకాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- అసాంఘిక కార్యక్రమాల కు అడ్డాగా మారిన సమీకృత మార్కెట్ షెడ్లు
-పట్టించుకొని అధికారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, మాంసము పూలు అమ్మకాలకు కోట్లు పెట్టి సమీకృత మార్కెట్లు నిర్మించారు కానీ నేటికీ ప్రారంభం నీకే నోచుకోకపోవడంతో వినియోగం లోకి రాని సమీకృత మార్కెట్. నూతన సమీకృత కూరగాయల మార్కెట్ ను వినియోగం లోకి తీసుకువచ్చి అమ్మకాలు జరిపించాలనీ వినియోగధారులు కోరుతున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సంబంధించిన ల్యాండ్ రెండు ఎకరాల ఆరు గుంటల భూమిని జగిత్యాల మున్సిపల్ కు కేటాయించగా మూడు సెట్లు నిర్మిస్తున్నారు అందులో ఒకటి కూరగాయలు రెండవది మటన్ చికెన్ 3 పూలు విక్రయాలు జరపడానికి ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో సమీకృత మార్కెట్ షెడ్లు నిర్మిస్తున్నారు ఏ సమీకృత మార్కెట్ యాడ్ నిర్మాణానికి 4 కోట్ల 50 లక్షలు పెట్టి నిర్మించగా నేటికీ ప్రారంభం కాకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కేంద్రంలో ఇప్పటికి నటరాజ్ చౌరస్తా నిజాంబాద్ రోడ్డు , టవర్ సర్కిల్ ,వివిధ రోడ్ల కూడళ్లలో కూరగాయలను రోడ్డు పై అమ్ముచు ట్రాఫిక్ కి అంతరాయం కలిగించడంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే అదునుగా చూసుకొని కొందరు వ్యాపారస్తులు రోడ్డు పైకి సామాను లను పెట్టుతూ ట్రాఫిక్ ఇబ్బందుల కు గురి చేస్తున్నారు ఈ సమీకృత మార్కెట్ ను ప్రారంభించక పోవడం వల్ల ఇదే అదునుగా చూసి కొందరు షెడ్లలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మధ్యాహ్నం రాత్రి వేళలో మద్యం సేవించడం గంజాయి సేవించడం అడ్డాలు వేయడం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు సత్వరమే ఈ నూతన సమీకృత మార్కెట్లను వినియోగం లోకి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

### సమీకృత మార్కెట్ ను అందుబాటులో కి తేవాలి

**-జుంబర్తి రాజ్ కుమార్ ,23 వార్డ్ కౌన్సిలర్**
**జగిత్యాల మునిసిపాలిటి**



బీట్ బజార్ లో ని వ్యవసాయ మార్కెట్ లో నిర్మించిన సమీకృత మోడల్ మార్కెట్ ని నిర్మాణ పనులు పూర్తి కావచ్చిన ప్రారంభానికి నోచుకోకుండా ఉండటం వల్ల ప్రధాన కూడల్లో రైతులు వారు పండించిన కూరగాయలు రోడ్లపై ఉంచి అమ్మకాలు చేసుకుంటున్నారు ఇలా చేయడం వాళ్ళ రోడ్ల పై వెళ్లే వాహనాల వల్ల కాలేజ్, స్కూల్ లకి వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు ప్రమా దాలు జరిగే అవకాశాలు చాలా వున్నాయి కాబట్టి త్వరలోనే మార్కెట్లును ప్రారంభించి ప్రజల ఇక్కట్లు తొలగించాలి

# మల్లన్న స్వామి దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



వెంకట్రావుపేట గ్రామం లో శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని దర్శించుకున్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ వారిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమం లో దానవేణి శ్రీను,గోపువేణి రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,బైండ్ల శ్రీకాంత్, ముద్దం ప్రశాంత్,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో రేగుంట కు చెందిన ముత్యం అనే యువ కుడు గుండె పోటుతో మృతి చెందగా.. ఆయన మిత్రులు సోమవారం కు టుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వెల్లుల్ల,రేగుంట కు చెందిన మిత్రులు రూ.1,23 లక్షలు ఆర్థిక సహాయంతో పాటు క్వింటాలు బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరు కులు అందచేసారు.ఈకార్యక్రమంలో మారు మురళీధర్ రెడ్డి, రాజు, మారుతి, స్వామి, గడ్డం సాయిరెడ్డి, నరేష్,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో జువ్వాడి ప్రత్యేక పూజలు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మండలం లోని విట్టంపేట శివాలయం వార్షికోత్సవము సందర్భంగా సోమవారం కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆల యంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్, పట్టణ ,అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,జెట్టి లింగం,నాయకులు కొమ్ముల సంతోష్ రెడ్డి, బొర్రన్న,చిరంజీవి,ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్‌ల పంపిణీ

కాళేశ్వరం డిసెంబర్ 16 ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సుమారు 232 పరీక్ష ప్యాడ్ లు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వారి కుమారుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు జగదీశ్వర్ సోమవారం అందజేశారు ఈ సందర్భంగా కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తన తల్లి పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందచేయడం అభినందనీయమని అన్నారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తు లో తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, గిరిజన పాఠశాల ఇంచార్జ్ పి సునీత, సరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

మెట్‌పల్లి వార్త



# నాచురోపతి ద్వారా అన్ని వ్యాధులు నయం అవుతాయి

ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు లింబాద్రి

-మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త :



నాచురోపతి చికిత్స ద్వారా అన్ని రకాల వ్యాధులు దూరం అవుతాయని జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి అన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి దేవాలయంలో ఆక్యుప్రెషర్ థెరపీ ట్రీట్మెంట్ (నాచురోపతి) ఉచిత క్యాంపు సోమవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లింబాద్రి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ..నేటి నుండి వారం రోజుల పాటు ఈ ఉచిత క్యాంప్ వుంటుందని, డాక్టర్ మహేంద్ర సింగ్ గోస్వామి ఆధ్వర్యంలో అన్ని కీళ్ల నొప్పులకు ఎక్సర్సైజ్ తో పాటు ,ఉచిత ట్రీట్మెంట్ అందించబడును అని తెలిపారు . ఇట్టి ఉచిత క్యాంప్ మెట్ పల్లి వాసులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు కార్యవర్గం పాల్గొన్నారు. సుమారు 200 మంది వరకు క్యాంపుకు హాజరైనారు.

# వేములకుర్తిలో మారుమోగిన శరణు ఘోష

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వామి శరణు ఘోష మధ్య పడిపూజ మహోత్సవం ఆడంబరంగా జరిగింది. గ్రామానికి చెందిన ద్యావరశెట్టి శివ నంధం భవనీ, ద్యావరశెట్టి మణిదీప్ అ ఖిల ఇంట్లో అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు నిటురి అశోక్ శర్మ కరకమములచే గణపతి, సుబ్రహ్మణ్యం కలిశాం, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు, అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు, అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎసి చైర్మన్ కున గోవర్ధన్, గురుస్వాములు మంత్రి అంజయ్య, దొమ్మటి ప్రవీణ్, ఏలిగేటి రమేష్, బందారి మారుతి, అంకతి భరత్ కుమార్, బసెట్టి హరిష్, కొత్త శ్రీకాంత్, ఎడిపెల్లి మురళి, దేశెట్టి రాజరెడ్డి, గుమ్మల నరేష్, పెంట లింబద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌పిజి డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, డిసెంబర్ 16, ప్రభాత వార్త

ఎల్ పి జి డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షులుగా కంకటి రాజవీరు, ప్రధాన కార్యదర్శిగా పల్లేరు దామోదర్, ఉపాధ్యక్షులుగా కే వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా బి శ్రీనివాస్, కోశాధికారిగా ఎస్ లక్ష్మీపతి, కార్యవర్గ సభ్యులుగా శ్రీలత రాణి, దేవరాజ్, సాయి రెడ్డి, సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- తెలంగాణ సంస్థాగత ఎన్నికల అధికారి అభయ్ పాటిల్**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**

సంస్థగతంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కర్ణాటక రాష్ట్రంలోని బెల్గం ఎమ్మెల్యే తెలంగాణ బిజెపి సంస్థాగత ఎన్నికల అధికారి అభయ్ పాటిల్ పిలుపునిచ్చారు. సోమవారం బిజెపి సంఘటన్ పర్వ్‌లోభాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నిర్వహించిన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ఎన్నికల అధికారి శ్రీ అభయ్ పాటిల్. ఎన్నికల రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీనారాయణలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో అభయ్ పాటిల్ గారు మాట్లాడుతూ సంస్థాగతంగా బలోపేతం చేయడం మరియు రాబోయే కార్యక్రమాల కోసం ప్రణాళిక చేయడంపై పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీ యెండల లక్ష్మీనారాయణ గారు హాజరయ్యారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



రెడ్డబోయిన గోపి, రేగుల మల్లికార్జున్, మట్టా వెంకటేశ్వర్ రెడ్డి, ఆడెపు రవీందర్, గరిపెల్లి ప్రభాకర్, సంతోష్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు

# ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- రాష్ట్ర సిఐటియు పిలుపు**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

గ్రామపంచాయతీ కార్మికులు రేపటి ఛలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందస్తుగా గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికుల కొన్ని నెలల నుంచి పెండింగ్ వేతనాలు, కనీస వేతనం రూ. 18,000 అమలు చేయాలని, అలాగే జీవో 51ను సవరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా పని విభజన చేయాలని కోరుతూ గత కొంత కాలం నుంచి గత ప్రభుత్వాల నుంచి కూడా గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో సందర్భాలలో ధర్నాలు, వినతి పత్రాలు ఇచ్చిన కూడా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరును గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంలో రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ జిల్లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు రేపు పెద్ద ఎత్తున ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర సిఐటియు పక్షాన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కనపెల్లి



లక్ష్మణ్, సంతపురి సుమన్, సుమతి, ర్యకం మల్లేశం, శ్రీధర్, బాబు, కత్తెరపాక నరేష్, మండల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# అనంత శ్రీ గ్రూప్స్ చట్టబద్ధమైన సంస్థలేనా

**-గ్రూప్‌ల ప్రమోషన్‌కై పవిత్రమైన శృంగేరి పీఠం దుర్వినియోగం**

**-సామాజిక మాధ్యమాలలో మాజీ ఎమ్మెల్యే పోస్టింగ్ వైరల్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:




అనంత శ్రీ గ్రూప్స్ సంస్థలన్ని చట్టబద్ధమైన సంస్థలేనాని మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం ప్రశ్నించారు. శ్రీశ్రీశ్రీ శృంగేరి జగద్గురువుల పేరుతో గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఏమి జరుగుతుందని, గ్రూప్‌ల ప్రమోషన్ కొరకు పవిత్రమైన శృంగేరి పీఠాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆదివారం రాత్రి సామాజిక మాధ్యమాలలో మాజీ ఎమ్మెల్యే చేసిన పోస్టింగ్ మండలంలో వైరల్ అవుతుంది. అనంత శ్రీ గ్రూప్స్ పేరిటి అనంత శ్రీ స్టోన్ క్రషర్స్, అనంత శ్రీ స్కూల్స్, అనంత శ్రీ పెట్రోల్ బంక్, హరిహర పెట్రోల్ బంక్, అనంత నర్స్య ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలన్ని చట్టబద్ధమైన సంస్థలేనాని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు. లింగన్నపేట గ్రూపుల నిర్మాణానికి శ్రీ శృంగేరి జగద్గురువుల పవిత్రమైన పేరు వాడుకుంటున్నారన్నారు. మొన్నటి వరకు బండి సంజయ్, హరీష్‌రావు, కేటీఆర్‌ల పేర్లు ఉపయోగించిన అనంత శ్రీ సంస్థలు, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మిత్రులు పొన్నం ప్రభా కర్, శ్రీధర్‌బాబు, ఆది శ్రీనివాస్‌ల ఫోటోలు, పేర్లు వాడుకోవడం ప్రభుత్వ అధికారులను భ్రమ పెట్టడానికేనా ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కూడా అనంత శ్రీ సంస్థల ప్రమోషన్ కొరకే ఉపయోగించుకోబడుతున్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు పార్టీలు మార్చినట్లు ఈ అనంత శ్రీ వ్యాపార సంస్థల యజమానులు నాయకులను మార్చడం అందులో శృంగేరి పీఠం పేరును వాడుకోవడం ధర్మబద్ధమా, రాజకీయ బద్ధమా, లేక వ్యాపార బద్ధమాని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు. మును ముందు ఏమి జరుగుతుందో తెలువాల్సిందని సోషల్ మీడియా ద్వారా పోస్టింగ్ చేయడం మండల వ్యాప్తంగా చర్చనీయంగా మారింది.

## జేసిబి ఓనర్స్ యూనియన్ కార్యవరం ఎన్నిక

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణ జేసిబి ఒనర్స్ యునియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. యూనియన్ అధ్యక్షులుగా కొలాపురం నర్సయ్య, ఉపాధ్యక్షులుగా భూక్య లింగా నాయక్, ఒరగంటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా మారుపకా శ్రీధర్, సహాయ కార్యదర్శిగా బల్యాల నాగరాజు, కోశాధికారిగా సిద్ది ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## సీనియర్ జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

కొనరావుపేట, ప్రభాతవార్త.



మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మల్లికార్జున్ తల్లి ఉరడి రామవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెస్ వైస చైర్మన్ తిరుపతి, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు రాఘవ రెడ్డి, బండ నర్సయ్య, మామిడాల ప్రభాకర్, మంతెన సంతోష్, గంగాధర్, యూసఫ్, శ్రీనివాస్, చీటి సంధ్య, పల్లం నర్సయ్య, శివతేజ, తదితరులున్నారు




## బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక

**తంగళ్ళపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఎగుర్ల కర్ణాకర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆదేశాల మేరకు మండల నూతన కమిటీని నియామకం చేశారు. ఈ మేరకు బీసీ సంఘం మండల ఉపాధ్యక్షులు గా బండి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి గా రెడ్డి రాజశేఖర్, కార్యదర్శులుగా ఎగుర్ల కనకరాజు, అవురగొండ ప్రశాంత్ లను నియమిస్తూ నియామక పత్రాలను జిల్లా అధ్యక్షులు పరశురాములు, మండల అధ్యక్షుడు కర్ణాకర్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్శరాములు మాట్లాడుతూ బీసీల హక్కల కోసం, సమస్యలపై పోరాడాలని నూతన కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసార్ల అరుణ్, రుద్రంగి మండల అధ్యక్షులు మీసాల మల్లేష్ పటేల్, బీసీ నాయకులు గుంటి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

**తంగళ్ళపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

పెండింగ్ బిల్లుల మంజూరు కోసం అసెంబ్లీ ముట్టడి చేస్తారన్న సమాచారంతో తంగలపల్లి మండల మాజి సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్ల మదు మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సర్పంచులకు న్యాయం చేయాలని అన్నారు.



ముం దస్తు అరెస్ట్ అయిన వారిలో రాష్ట్ర జేఏసి మాజీ సర్పంచుల ఉపాధ్యక్షులు మాట్ల మధు, జిల్లా జేఏసీ వైస్ ప్రెసిడెంట్ గణప శివజ్యోతి, జిల్లా జేఏసీ కార్యవర్గ సభ్యులు సురభి సరిత నవీన్ రావు తదితరులున్నారు..

## ముగిసిన దత్త జయంతి ఉత్సావాలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం వరదవెల్లి లో స్వయంభుగా వెలిసిన శ్రీ దత్తత్రేయ 44 వ జయంతి ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. దత్తత్రేయ వ్రతలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దత్తత్రేయుని చరిత్ర ని వివరించారు. దత్తత్రేయుని ఆలయం లో ప్రత్యేక పూజలు చేయడం తో పాటు అభిషేకాలు, హారతి, భజాన కార్యక్రమాలు నిర్వహించారు. మూడవ రోజు సిరిసిల్ల జడ్జితో పాటు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆడిషనల్ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, పలువురు దత్తాత్రేయున్ని దర్శించుకోగా ఎస్పీ అఖిల్ మహాజన్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్ తో కలిసి బోటులో వెళుతూ జలాశయ అందాలను ఆస్వాదించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దత్తాత్రేయుని చరిత్రను అడిగి తెలుసుకున్నారు. మూడో రోజు సైతం భక్తులు దత్తాత్రేయున్ని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మూడు బోట్లను నడిపిన భక్తులు అధిక మొత్తంలో రావడంతో క్యూలో నిలబడి బోట్లో వెళ్లారు. పలువురు భక్తులు జలాశయ పరిసరాలను ఆస్వాదిస్తూ సెల్ఫీలు తీసుకున్నారు. మూడు రోజుల పాటు భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ వెంట రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్‌లు రాగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ వారికి కండువా కప్పి మెమోంటోను అందజేయగా ఆలయ కమిటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్ శాలువా కప్పి దత్తత్రేయుని ఫోటోలను అందజేశారు.



# చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి కృషి

### అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర... ప్రభాత వార్త** గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా చూడాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించినట్టు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ కళాశాలను చదువు కోవడానికి గంగాధర తో పాటు చుట్టూ ప్రక్కల మండలాల విద్యార్థులు కరీంనగర్, జగిత్యాల పట్టణాలకు వెళ్లవలసి వస్తోందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఖర్చులు భరించలేక చదువును మధ్యలోనే నిలిపివేస్తున్న విషయాన్ని గతంలో తాము గుర్తించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. గంగాధర లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే గంగాధర తో పాటు, చుట్టూప్రక్కల మండలాల విద్యార్థులకు డిగ్రీ విద్యను అభ్యసించడానికి సులువవుతుందని మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో విద్యాభివృద్ధిపై



ప్రత్యేక దృష్టిని సారించినట్టు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

చొప్పదండి వార్త




## కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

**మల్యాల, (ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో సోమవారం ధనుర్మాస ఉత్సవాలు మొద లయ్యాయి, ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లోని ఉప ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానంలో ఆలయ స్థాన ఆచారి ఆధ్వర్యంలో అర్చకులు ధనుర్మాస ఉత్సవాల లో భాగంగా శ్రీ స్వామివార్లకు ప్రత్యేక అలం కరణ జరిపి ప్రత్యేక పూజలు



నిర్వహించారు, కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈఓ అంజయ్య పరీక్షకులు హరిహరనాథ్ చంద్రశేఖర్ తోపాటు అర్చకులు పాల్గొన్నారు,

# బి టి రోడ్డు నిర్మాణానికి 1.20 కోట్లు మంజూరు




కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త** మండల పరిధిలోని కాట్నపల్లి నుండి రామడుగు మండలం మోతె బ్రిడ్జి వరకు గల ఎస్సారెస్పీకెనాల్ పైన బీటి రోడ్డు నిర్మాణానికి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సూచనల మేరకు కరీంనగర్ సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 1.20 కోట్ల రూపాయల నిధులు కేటాయించారనిమండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారుఆయన ఆధ్వర్యంలో చొప్పదండి నియోజక వర్గం లోని ప్రజా భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూ రీ మహేష్ లతో కలిసి మాట్లాడారు ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈరోడ్డు నిర్మాణం వల్ల ఎనిమిది గ్రామాల ప్రజలకు కరీంనగర్ వెళ్లడానికి సులభతరం అవ్వడంతో పాటు నిత్యం పనిమీద వెళ్లేవారికి, విద్యార్థులకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీర్చడానికి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన సూడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మునిగాల చందు, వొళ్ళాల క్రిష్ణహరి, తోడేటి డేవిడ్,మావురపు రాములు, గుంటి స్వరూప, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, మార్కెట్ డైరెక్టర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు

## గామా ఫౌండేషన్ చేయూత

**చొప్పదండి ప్రభాతవార్త**



గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈవో దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు గామ ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా లో భాగంగా సోమవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పోలు చొప్పదండి మాజీ ఎంపీపీ కృష్ణ హరి ఆధ్వర్యంలో ఆహార భద్రత లో భాగంగా చొప్పదండిలో ఈరోజు 30 కుటుంబాలకు ఆహార భద్రత కింద నిత్యవసరకుల పంపిణీ ,జీవన భృతి కింద 20 కుటుంబాలకు వెయ్యి రూపాయల అందజేశారు ఈ కార్యక్రమంలో ఎం సి ఓ అను మల్ల రాజు ఎం సి ఓ దూన కైలాసపతి ఎం సి వల్లాల మహేష్ ఎంసీఏ వల్లాల తార ఎంసీఏ సిరిపురం ఆంజనేయులు కళ్యాణ శ్రీనివాస్ దున అనసూయ తుకారం తదితరులు పాల్గొన్నారు.

## సిఐఎస్ఎఫ్ సాధించిన వారికి గ్రామస్తుల సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో సిఐఎస్ఎఫ్ సాధించిన వారికి గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు ఈ మేరకుగగన తలంలో కొలువు సాధించిన సిద్ధార్థకు సిఐఎస్ఎఫ్, కు అర్హతసాధించిన సంధ్యకు గ్రామస్తులు సన్మానం చేశారు గ్రామంలోని రామడుగు మల్లయ్య కుమారుడు రామడుగు సిద్ధార్థ నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సర్వీస్ సెలెక్షన్ బోర్డు నిర్వహించిన అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పైలెట్ శిక్షణకు ఎంపికైన విద్యార్థి రామడుగు సిద్ధార్థ కు ఇదే గ్రామానికి చెందిన భూమాడి చంద్రా ఒడ్డి కూతురు సంధ్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని పోలీసు శాఖలో సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించిన ఇరువురికి గ్రామస్తులు ఘనంగా సన్మానం చేయడం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబా నికి చెందిన రామడుగు సిద్ధార్థ పట్టుదలతో అంచలంచలగా ఎదిగి ఈరోజు



దేశంలోని రక్షణ రంగంలో అర్హత సాధించి గ్రామానికి పేరు తెచ్చినటువంటి సిద్ధార్థ కు వ్యవసాయ కుటుంబంలో పుట్టి పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించిన సంధ్య గ్రామానికి గుర్తింపును తీసుకోవచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో విలాసాగరం అంజయ్య రామడు ప్రశాంత్ కోలపురి కార్తీక్ కర్ర కాంతం గద్దతిర్మల్ రామడుగు ప్రవీణ్ చంద్రశేఖర్ మని చందర్ పా లమకుల రాము వెంకటేష్ కోట గణేష్ అమనుగంటి శంకరయ్య చిర్ర మల్లేశం మరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన అయ్యప్ప మహా పడి పూజా

**గంగాధర..(ప్రభాత వార్త**

గంగాధర మండలకేంద్రం లోని మధురనగర్ లో శ్రీ అయ్యప్ప గురుస్వామి సిరిసిల్ల ప్రసాద్. విణా గృహ నందు అయ్యప్ప గురు స్వామి శ్రీనివాస్ రావు. శ్రీ విగ్నేశ్వర శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కీ ఫలా పంచామృతాలతో స్వామివారి కీ అభిషేకం పాడునేట్టబడి కీ పూజా చేయడం అనంతరం స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కన్నెస్వామి సన్నిధానం



అయ్యప్ప స్వాములు.దయాసాగర్ స్వామి. సత్యనారాయణ స్వామి. ఇమ్మడోజు శ్రీనివాస్ స్వామి రమేష్ స్వామి నర్సయ్య స్వామి కిషన్ స్వామి మునిందర్ స్వామి లు మరియు భక్తులు పాల్గొన్నారు

## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

### వ్యక్తిత్వ వికాస నిపుణులు సింహాచలం హరికృష్ణ

**చొప్పదండి ప్రభాతవార్త** ప్రతి విద్యార్థి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యారంగాన్ని కొనసాగిస్తే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వ్యక్తిత్వ వికాసాన్ని వనులు సింహాచలం హరికృష్ణ అన్నారు ఈ మేరకు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థుల అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత స్వర్గీయ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవితాలు తెరిచిన పుస్తకం లాంటివని అన్నారు వారు విద్యలో రాణించడం వల్లనే వారికి ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించిందని అన్నారు భారత రాజ్యాంగాన్ని రచించడం అంబేద్కర్ కు రావడం అనేది కేవలము విద్యలో అగ్రస్థానంలోనిలవడంతోనే అవకాశం వచ్చిందని అన్నారు అబ్దుల్ కలాం సైంటిస్ట్ కావడం వలన వలన గుర్తింపు లభించిందని అన్నారు ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా విద్యను కొనసాగిస్తే తప్పకుండా



ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు సమయాన్ని వృధా చేసుకోకుండా చదువును కష్టంగా భావించకుండా ఇష్టంగా మలుచుకొని చదువుకుంటే కన్న తల్లి దండ్రుల ఉపాధ్యాయుల కలలను నెరవేర్చినవారము అవుతామని అన్నారు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకొని రావాలంటే ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు ఏకాగ్రత తో పాటు లక్ష్యాలను సాధించాలనే పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పద్మజ దీప్తి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కరీంనగర్ వార్త

# క్రిస్మస్ కార్నివాల్ ప్రారంభం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం క్రిస్మస్ కార్నివాల్ ఏర్పాటు చేశారు. జిల్లాలోని కేజీబీవీల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగంలో శిక్షణ పొందిన విద్యార్థినులు తయారు చేసిన క్రిస్మస్ ట్రీ లు, న్యూఇయర్ గ్రీటింగ్ కార్డులు, డెకరేషన్ హౌస్ లు, డెకరేషన్ బంతులు, టీష్యు పేపర్లు, శాంతక్లాజ్ లు, వులెన్ బస్కెట్లను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్నివాల్ ను శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారుచేసిన వస్తువులను ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థినుల సృజనాత్మకతను ప్రశంసించారు. కార్నివాల్ లో ఉన్న వస్తువులను పలువురు కొనుగోలు చేశారు.



ఐదు కేజీబీవీల విద్యార్థినులకు రూ.1500 ను ప్రోత్సాహక బహుమతిగా సమగ్ర శిక్షా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ అందించారు. జోసెఫ్ అనే ఉపాధ్యాయుడు రూ.300 వెచ్చించి క్రిస్మస్ ట్రీని, సీపీఓ కొమరయ్య రూ. 200 తో పాటు ఇతరులు పలు వస్తువులను కొనుగోలు చేశారు.కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు.. జిల్లాలోని అన్ని కేజీబీవీల విద్యార్థినులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ ఇస్తున్నామని, అందులో భాగంగా ఈ కార్నివాల్ ఏర్పాటు చేసినట్లు జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ కృపారాణి తెలిపారు. కార్నివాల్‌ను సందర్శించి విద్యార్థినులు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రావు, గంగాధర, చొప్పదండి, కరీంనగర్, తిమ్మాపూర్, చిగురుమామిడి కేజీబీవీల విద్యార్థినులు, ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్లు పద్మ, రజిత, కవిత, స్వప్న, షబానా, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి , కలెక్టరేట్ ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి

### నియోజకవర్గంలో 50 శాతం కూడా రుణమాఫీ కాలేదు

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**మానకొండూర్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న మానకొండూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన అభివృద్ధి జీరో అని, ఆయన స్వంత నిధులతో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని, కేంద్ర ప్రభుత్వం నిధులతో మేము చేశామని ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మానకొండూర్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావుతో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ 365 రోజుల్లో ఒక్క నూతన గ్రామపంచాయతీ కూడా కట్టలేదన్నారు. గుంతల రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి రోడ్ల నిర్మాణం చేపట్టడం లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రోసి డింగ్ లు క్యాన్సల్ చేయడమే తప్ప



నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. గ్రామాల అభివృద్ధిపై ఎమ్మెల్యే కవ్వంపల్లికి అవగాహన లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేసినామని గొప్పలు పెట్టుకుంటున్నారని, మానకొండూరు నియోజకవర్గం లో సుమారు 50 శాతం కూడా రుణమాఫీ కాలేదని , 100 రుణమాఫీ అయినట్లు నూరుపిస్తే చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేసీఆర్ ను పోరగానే 72 కోట్లతో గుండ్లపల్లి నుండి కొత్తూరు వరకు ఆనాటి ప్రభుత్వం ప్రొసీడింగ్ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు ఆ రోడ్డు ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చకుంటే ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేపడుతుందన్నారు. ఇసుక, మట్టి, కంకర,మాఫియా కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉటూర్ ఇసుక లారీలను కాంగ్రెస్ నేతల అడ్డుకొని, వారితో ఒప్పందం కుదిరాకే మళ్లీ యధావిధిగా ఇసుక లారీలు నడుస్తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపుతుందన్నారు. కెసిఆర్ పాలనలో లక్ష ఎకరాలకు నీరు అందించిన ఘనత మాదే అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కవంపల్లి ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, మాజీ జెడ్పిటిసిలు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సిద్ధం వేణు, రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, మండల నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పిట్టల మధు పురం అనిల్, దండ బోయిన శేఖర్, గుర్రం కిరణ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



## రేవతి కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలి

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** రేవతి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జాతీయ మాల మహానా డు రాష్ట్ర కార్యదర్శి మేడి అంజయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాతూ ముందస్తు సమాచా రం ఇచ్చే థియేటర్ కి అల్లు అర్జున్ వచ్చారని మీడియాలో చూసాము, అదే నిజమైతే ముందస్తు చర్యలు తీసుకోకుం డా నిర్లక్ష్యం చేసిన పోలీసులదే బాధ్యత, వారిపై శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య డిమాండ్ చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ డిజిపి, నగర కమిషనర్ స్పందించాలని కోరారు. అల్లు అర్జున్ కుటుంబ సభ్యులు డైరెక్ట్‌గా అత్యంత చావు బతుకుల మధ్య ట్రీట్మెంట్ తీసుకుంటున్న బాలుని కుటుంబ సభ్యులను పరామర్శించాలని తెలిపారు. సినిమా హీరోలు సినిమాలోనే కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే వారిగానే కాకుండా నిజజీవితంలో కూడా బాధ్యత కుటుంబానికి అండగా నిలవాలని తెలియజేశారు. అల్లు అర్జున్ సినిమా కాబట్టి ఆయనకే వర్తిస్తుందని అనే పద్ధతిలో కాకుండా అందరూ బాధ్యతగా వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా నిర్మాతల మండలి మా అసోసియేషన్ కూడా స్పందించాలని కోరారు...మరణించిన రేవతి కుటుంబానికి మానవత్వంతో కోటి రూపాయలు ఇవ్వాలి అల్లు అర్జున్ ని డిమాండ్ చేశాడు.

## మెనూ ప్రకారమే భోజనాన్ని అందించాలి

### ఆర్జెడి సత్యనారాయణరెడ్డి



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, మండలంలోని శ్రీనివాస్ నగర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, వరంగల్ అధికారి సత్యనారాయణ రెడ్డి సోమవారం ఆకస్మిక సందర్శించారు. ముందుగా మానకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ లో విద్యార్థులతో ఆర్ జెడి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో సంసిద్ధులు కావాలని విద్యార్థులను సూచించారు. నిర్ణీత సమయంలోగా సిలబస్ పూర్తి చేసి, రివిజన్ ప్రారంభించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కేజీబీవీను విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలించారు. డైనింగ్ హాల్ కిచెన్ షెడ్ తనిఖీ చేసారు. విద్యార్థులకు నాణ్యమైన శుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారంగా అందిస్తున్న భోజనం వివరాలపై విద్యార్థులను ఆరా తీయడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ సిలబస్ గురించి అడగడం జరిగింది అలాగే వివిధ సబ్జెక్టులలో విద్యార్థులకు ప్రశ్నలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. మధుసూదనాచారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరము



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరము సోమవారం నిర్వహించారు.. దస్మేశ్ ఫిల్లింగ్ స్టేషన్,బావుపేట గ్రామంలో నిర్వహించారు.ఈ శిబిరంలో దాదాపు 150 మంది వరకు ఉచిత మధుమేహం, రక్తపోటు, డాక్టర్ కన్సల్టేషన్. డైటీషియన్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవడం జరిగిందన్నారు.. ఈ శిబిరంలో అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్ పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్, మార్కెటింగ్ సీనియర్ మేనేజర్ సదానందం, హసన్ అలీ,సుధాకర్,హరీష్, నర్సింగ్ సిబ్బంది, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ కరీంనగర్ ఎస్ ఓ శరణ్ జీత్, హమీద్, అంకుర్, తదితరులు పాల్గొన్నారు.. .

## మృతుని కుటుంబానికి పరామర్శ



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొగిపాలెం గ్రామానికి చెందిన తెలంగాణా ఉద్యమకారుడు దికొండ రామకృష్ణ ఇటీవల మృతి చెందారు. తిమ్మాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల రమేష్ వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్షించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు రావుల రమేష్ రూ.5000, పెట్టెం రమేష్ 2000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం నాయకులు కొమ్మెర వెంకట్ రెడ్డి, వంగల శ్రీనివాస్ రెడ్డి, సాయిల్ల కొమురయ్య, కొమ్ము సంపత్, ముక్క రవి, సముద్రాల మల్లేష్ చిన్నబోయిన లింగయ్య, మేకల సునీల్, ఐలయ్య చెంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల జగపతిరావుపై గ్రూప్ 2లో ప్రశ్నలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే, మలిదశ తెలంగాణ ఉద్యమ నేత వెలిచాల జగపతి రావు పేరు మీద గ్రూప్ 2లో రెండు ప్రశ్నలు వచ్చాయని ఒక ప్రకటనలో సోమవారం రాజేందర్ రావు తెలిపారు...నాలుగో పేపర్ లో 52వ ప్రశ్నగా' ఎవరి ఆధ్వర్యంలో' తెలంగాణ శాసన సభ్యుల ఫోరం ఏర్పడింది అని ప్రశ్న అడిగారన్నరు. తెలంగాణ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో 1992లో వెలిచాల జగపతిరావు కన్వీనర్‌గా, జానారెడ్డి చైర్మన్ గా తెలంగాణ శాసన సభ్యుల ఫోరాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీలకు చెందిన 92 మంది ఎమ్మెల్యేల సంతకాలతో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావుకు వినపతిపత్రం సమర్పించారని తెలిపారు..అలాగే 55వ ప్రశ్నగా' వెలిచాల జగపతి రావుకు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిగణించండి. అనే ప్రశ్న ఇచ్చారని,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్ చార్జీ వెలిచాల రాజేందర్ రావు వెల్లడించారు. 1989లో తెలంగాణ ఆవశ్యకతపై మూడు రోజుల సదస్సు నిర్వహించి మలిదశ ఉద్యమానికి తన తండ్రి అంకురార్పణ చేశారని గుర్తు చేశారు. గ్రూప్ 2లో ప్రశ్నలు ఇవ్వడం ద్వారా తన తండ్రి త్యాగాన్ని, ఆయన పోరాట చరిత్రను ఈ తరానికి తెలియజేసినందుకు టీజీపీఎస్సీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**మానకొండూర్,ప్రభాతవార్త:** మానకొండూరు గ్రామానికి చెందిన తడకపల్లి శ్రీకర్ (25) అనే యువకుడు సోమవారం గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన నారాయణ కు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. చిన్న కొడుకు శ్రీకర్ డిగ్రీ హోటల్ మేనేజ్మెంట్ పూర్తి చేసి విదేశాలలో వెళ్లి ఉద్యోగం చేయాలనే తన ఆశతో బంధువులైన నిజామాబాద్ కి వెళ్ళినారు. బంధువుల ఇంటి వద్దనే శ్రీకర్ గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు.



# బిసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ,42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*



రాష్ట్రంలో రేపు జనవరిలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక సంఖ్యాకులైన బిసి సామాజిక వర్గానికి అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికలలో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర జెడిఎస్ పార్టీ కార్యదర్శి వాసు వడ్లూరి డిమాండ్ చేసారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో బిసి అజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్‌కుమార్ నేతృత్వంలో, అంబేద్కర్ చౌరస్తా వద్ద సత్యాగ్రహాదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి జనతాదళ్ (సెక్యూలర్) జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ముఖ్య అతిథిగా హాజరై తన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వాసు వడ్లూరి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలకు పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మేలు జరగడంలేదని, సమాజంలో అధిక సంఖ్యాకులైన బిసిలకు రేపు రానున్న ఎన్నికలలో న్యాయం జరగాలంటే, 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వాసు వడ్లూరి డిమాండ్ చేసారు. రానున్న ఎన్నికల్లో యువతకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని, రాజకీయాలలో యువరక్తం రావాలని, అప్పుడే రానున్న కాలానికి పునాదులు పడుతాయని ఆయన అన్నారు. బిసిలు, ఐకమత్యంగా ఉండి, తమకు న్యాయం జరిగేదాక పోరాడాలని, రాజకీయ పార్టీలు వేరైన బిసిలంత ఒకటేనన్న నినాదంతో ముందుకు రావాలని వాసు వడ్లూరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కని సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా, జనాభా పరంగా బిసిలకు దక్కవల్సిన రిజర్వేషన్ల శాతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా బిసిల ఐక్యత కోసం అందర్నీ కూడగట్టుకుని ముందుకు సాగుతున్నానని సంజయ్‌కుమార్ వెల్లడించారు. అందుకే అంబేద్కర్ వేదికగా సత్యాగ్రహాదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, సందెల వెంకన్న, న్యాయవాది ముక్కెర రాజు, చింద సునీత, తేజశ్రీ, అశ్విని, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సొల్లు బాబు, బిఎస్పి నియోజకవర్గ నాయకులు మొగిలయ్య, రాం రాజేశ్వర్ లతోపాటు పలు రాజకీయ పార్టీల బిసి నాయకులు పాల్గొన్నారు.

## హుజూరాబాద వార్త



## స్కూటీని దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలంలోని వల్భాపూర్ బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు (టిఎస్ 03 ఈజెడ్ 9913) అనే నెంబర్ గల స్కూటీకి నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధం అయ్యింది. ఆ స్కూటీ ఎవరిది అనేది కూడా మిస్టరీగా మారింది. సంఘటన స్థలానికి చేరుకున్న వీణవంక ఎస్ఐ తోట తిరుపతి ఘటనపై వివరాలు సేకరించి ఆరా తీస్తున్నారు. ఏదేమైనా అర్ధరాత్రి స్కూటీకి నిప్పు పెట్టడం, అది పూర్తిగా దగ్ధం కావడం పట్ల మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## రైతుల సహకారంతో సహకార సంఘం అభివృద్ధి

### చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి

*వీణవంక, ప్రభాత వార్త:*



రైతుల సహకారంతో సహకార సంఘం అభివృద్ధి చేశానని చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరగగా సిఓ చందుపట్ల ప్రకాష్ రెడ్డి ఏజెండాను చదివి వినిపించారు. అనంతరం పల అంశాలపై చర్చ జరిగింది. అనంతరం చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి సహకార సంఘం అభివృద్ధి కొరకు తనకు సహకరించిన రైతులు, డైరెక్టర్లకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, నర్సింగాపూర్ లో గోదాం నిర్మాణం చేపట్టామని, కొర్కల్ గ్రామంలో 30 గుంటల భూమి కొనుగోలు చేశామని, పెట్రోల్ బంకు నిర్మాణం కోసం సుమారు 48 లక్షలు రూపాయల విలువ గల భూమిని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే నూతన భవన నిర్మాణం కొరకు సుమారు 61 లక్షల రూపాయలతో నిర్మించుకోవడం జరిగిందని, అతి త్వరలో భవనం ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. అలాగే ఘన్ముకుల గ్రామంలో నాలుగు గుంటల ప్రభుత్వ భూమి గోదాం నిర్మాణం కొరకు సేకరణ చేయడం జరిగిందని, ఈ భూమి సేకరణ కొరకు పాలక వర్గం, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, గ్రామ ప్రజల సహకారంతో సహకార సంఘానికి అందివ్వడం జరిగిందని అన్నారు. అతనికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.

*-- రుణమాఫీ 40 శాతం మాత్రమే జరిగింది....*

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతులకు అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాహెబ్ హుస్సేన్ అనడంతో రైతులు ఒక్కసారిగా లేచి రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, ఒక సహకార సంఘం బ్యాంకులో 1070 మంది రైతులు రుణమాఫీ సంఖ్య ఉండగా ఇందులో రుణమాఫీ అయిన వారు 495 మంది అని, కానీ వారు 575 మంది ఉన్నారని అన్నారు. కాగా ఇంకా ఆంధ్రబ్యాంక్, ఎస్.బి.ఐ, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకులో ఉన్న రైతులకు ఎంత వరకు రుణమాఫీ అయిందోనని వారు ప్రశ్నించారు. సాహెబ్ హుస్సేన్ రైతులకు రైతు రుణమాఫీ అయిందనడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి, పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపాలని కోరడం శోచనీయమని కామిడీ శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించాడు. రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని ఆయన అన్నారు. మండలంలో సుమారుగా 40 శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ అయిందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి అనిల్ కుమార్, ఉపాధ్యక్షురాలు గాజుల మేరీ, డైరెక్టర్లు రాంపల్లి రాములు, మణుగూరు సమ్మిరెడ్డి, లోకిని సతీష్, కామిడీ కావ్య శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి మధుసూదన్ రెడ్డి, ఎడవెల్లి రవీందర్, ముదిగంటి శ్యాం సుందర్ రెడ్డి, కొలిపాక తిరుమల్ కుమార్, చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి, గెల్లు మల్లయ్య యాదవ్, రైతులు, వివిధ పార్టీల నాయకులు, పాలకవర్గం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ లో అవగాహన సదస్సులో పాల్గొన్న వీణవంక వాసి

*వీణవంక, ప్రభాత వార్త:*



న్యూ ఢిల్లీ లో అవగాహన సదస్సు లో సోమవారం వీణవంక మండల మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు ఎలవేణి సదయ్య పాల్గొన్నారు. మత్స్య గాంధీ మల్టీ స్టేట్ ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మత్స్య గాంధీ అభివృద్ధి కై ఇంటర్నేషనల్ కో ఆపరేటివ్ ఆధ్వర్యంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి కొరకు సెంట్రల్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో అవగాహన సదస్సులకు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య గాంధీ స్టేట్ చైర్మన్ పులబోయిన భీమయ్య, ఎలవేణి సదయ్య, నాగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధీ పట్ల నిర్లక్ష్యం తగదు

### -- డాక్టర్ చందు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



టిబి వ్యాధి ప్రాణాంతకం కాదని, అలాగని నిర్లక్ష్యం చేయరాదని హుజురాబాద్ డిప్యూటీ డిఎం, హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. సోమవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి వార్డు కార్యాలయంలో, సింగాపూర్ లో టిబి నిశ్చయ్ శిబిర్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాల పాటు ఎడతెరిపి లేని దగ్గు, జ్వరము, వాసనతో కూడిన తేమడ, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యుల సలహా తీసుకోవాలన్నారు. సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో లక్షణాలు కలిగిన వారు తెమడ పరీక్ష, ఎక్స్ రే లు తీసుకోవాలని ఆయన సూచించారు. టీబి వ్యాధి ఎక్కువగా నిరక్షరాస్యత పోషకాహార లోపం ఉన్నవారికి వస్తుందని, దీనిని అశ్రద్ధ చేయవద్దని ఆయన కోరారు. టిబి వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే భయపడవలసిన అవసరం లేదని, ఉచితంగా ప్రభుత్వము మందులు పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధు, డాక్టర్ కీర్తన, సిహెచ్ఓ శ్యామ్, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, విజేందర్ రెడ్డి, టిబి వ్యాధి సిబ్బంది కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎన్జీవో బాధ్యులు గీతాంజలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## అయ్యప్ప దేవాలయ అన్నదానానికి రూ. 50వేల విరాళం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయానికి స్వాముల అన్నదానం కోసం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్ లు సోమవారం ఆలయ కమిటీకి 50 వేల రూపాయల విరాళం అందజేశారు. గందె సాంబయ్య - వీరలక్ష్మి ల జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గుంటి శ్రీనివాస్, దుర్గై రాజు, భారత ప్రభాకర్, పలువురు స్వాములు పాల్గొన్నారు.



## వైద్యుడికి ఎస్టీ కమీషన్ సభ్యుడి నివాళి

*గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఆయుష్‌శాఖ అధికారి డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భార్య, కుమారులు కళావతి, త్రినాథ్, భరధ్వాజ్‌లతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, వాంకుడోతు మోతీలాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్థూపాన్ని కూల్చివేయడం దుర్మార్గపు చర్య

**- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన**

గోదావరిఖని, ప్రభాతవార్త.




కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు నిర్వహించిన అమరుడు యు. రాములు స్థూపాన్ని కూల్చివేయడం దుర్మార్గపు చర్యని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అన్నారు. రాములు స్థూపాన్ని కూల్చివేయడాన్ని నిరసిస్తూ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి అడ్డుగా ఉందనే పేరుతో పోరాడ యోధుడి స్థూపాన్ని మున్సిపల్ అధికారులు తొలగించాలని నిర్ణయించుకున్న సందర్భంలో అధికారులను కలిసి ఇక్కడ నుంచి స్థూపాన్ని తొలగించవద్దని విన్నవించుకున్న తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఆదివారం అర్థరాత్రి కూల్చివేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇక్కడ స్థూపాన్ని తొలగిస్తే మరోచోట ఇవ్వాలని కలెక్టర్, మున్సిపల్ అధికారులకు విన్నవిం చుకున్న ఎలాంటి సమాధానం ఇవ్వకుండానే ఆకస్మాత్తుగా కూల్చివేయడం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా మరో చోట స్థూపం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, కొల్లూరి మల్లేశం, సమ్మెట తిరుపతి, సాంబయ్య, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, నర్సయ్య, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# 25లోగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి రోజూ ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కంపోస్ట్ షెడ్‌ను పూర్తి స్థాయిలో వినియోగిం చుకోవాలని, గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్టు యతారు చయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సిఈఓ నరేందర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## షాట్ ఫైరర్ ఖాళీల భర్తీకి కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 79 షాట్ ఫైరర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఆర్జీ 1 ఏరియాలోనిట టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్‌లో అంతర్గత అభ్యర్థులకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. రామగుండం రీజియన్‌కు సంబంధించి ఆర్జీ 1, 2, 3, భూపాలపల్లి ఏరియాల నుంచి 28 మంది ఉద్యోగులు ఈ కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. కౌన్సెలింగ్ కమిటీ అధికారులు, ఇన్‌ఛార్జి ఎస్ఓటూజిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, డివైఎస్‌సి రాజన్న, ఎస్ఇ రామయ్య సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. 28 మంది ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా వారికి వివిధ ఏరియాల్లో పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కౌన్సెలింగ్‌ను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌లో జూనియర్ అసిస్టెంట్ రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, ఉద్యోగులున్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## భద్రత కోసం ఆలోచించి అప్రమత్తతో పని చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఉద్యోగి పని వేళల్లో ప్రతిక్షణం తన రక్షణ, తనతో పని చేసే వారి భద్రత కోసం ఆలోచించి అప్రమత్తతో పని చేయాలని ఓసిపిల జిఎం డివిఎస్ సూర్యనారాయణ కోరారు. 55వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని ఓసిపి 1 సిహెచ్‌పికి సోమవారం వచ్చిన తనిఖీ బృందానికి ఆయన కన్వీనర్‌గా వ్యవహరించారు. సింగరేణిలో ఓసిపి 1 సిహెచ్‌పి అతి పెద్ద సిహెచ్‌పి అని, ప్రతి సంవత్సరం నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను సాధిస్తుందని, అందుకు కృషి చేస్తున్న ఉద్యోగులను ఆయన అభినందించారు. 2023లో నిర్వహించిన 53వ వార్షిక భద్రత పక్షోత్సవాలలో సిహెచ్‌పి విభాగంలో మొదటి బహుమతి సాధించిన ఓసిపి 1 సిహెచ్‌పి ఆయన రోలింగ్ షీల్డ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వైవి.శేఖర్ బాబు, సిహెచ్‌పి డిజిఎం కాశీవిశ్వేశ్వర రావు, ఓసిపి 1 ప్రాజెక్ట్ అధికారి జింగిటి రాజశేకర్, ఓసిపి 1 గని మెనేజర్ ఉదయ్ హరిజన, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘ నాయకులు గంధం శ్రీనివాస్, కోట రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

## ఉరివేసుకొని ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన రామగిరి మండలం పెద్దంపేట గ్రామంలో చోటు చేసుకుంది. కర్రు సతీష్ (38) అనే వ్యక్తి మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

**-టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు కోడం అజయ్ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో సోమవారం పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. జిల్లా లోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, రాష్ట్రస్థాయిలో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్, తిరుపతి,పీఈటీలు ఆసియా, మధు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ జాతీయ అవార్డును అందుకున్నారు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్. ఆయన చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ ఎ) ఈ జాతీయ అవార్డును ఇటీవల ప్రకటించింది. ఈ నెల 15న దేశ రాజధాని ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో జాతీయ అవార్డును బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మఅదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా దినేష్ విశిష్ట అతిథిగా పాల్గొన్న కాన్షిరాం సోదరి స్వర్ణకౌర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈ అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని, తన సేవను గుర్తించి జాతీయ అవార్డు అందజేసిన బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, నిర్వహకులు బాదె వెంకటేష్‌కు, సహకరించిన ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా దినేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 2 పరీక్షలు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షల్లో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్‌కి 4349 మంది హాజరు కాగా, 4669 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4346 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4672 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసన కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సోమవారం ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని సెయింట్ మెరీస్ గ్రూప్-2 పరీక్ష కేంద్రమును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓ.ఎం.ఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అదేవిధంగా పరీక్ష ముగిసేంతవరకు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించి నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అని గమనించారు. గ్రూప్-2 పరీక్షకుమొత్తం 5470మంది అభ్యర్థులకు గాను సోమవారం జరిగిన ఉదయం పరీక్షకు 2893మంది హాజరు కాగా, 2577 గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 2891మంది హాజరు కాగా 2579 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న జనగామ బస్‌కండక్టర్ రజిత

**- రూ.1.50లక్షలు బ్యాగ్ అందచేత**

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*



ఓ ప్రయాణీకుడు తాను ప్రయాణిస్తున్న బస్సులో డబ్బుతోకూడిన బ్యాగ్‌ను మరిచిపోవడంతో బస్‌కండక్టర్ నిజాయితీగా సదరు ప్రయాణీకుడికి అప్పగించిన సంఘటన సోమవారం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ కండక్టర్ ఎం.రజిత సోమవారం టీఎస్ 27 టి.4209 నంబరుగల బస్సు జనగామ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లుచుండగా బీబీనగర్‌కు చెందిన భూక్యరాజేష్ అనే ప్రయాణీకుడు బస్‌లో తన బ్యాగ్‌ను మరిచిపోయి ఉప్పల్‌లో దిగిపోయాడు. కొద్దిసేపటి తరువాత అతను తన టికెట్‌పై గల కండక్టర్ స్టాఫ్‌నంబర్‌తో ఆమె ఫోన్ నంబర్ తెలుసుకొని ఫోన్‌చేయగా సదరు కండక్టర్ రజిత బస్‌లోప రిశీలించి బ్యాగ్ బస్సులోనే ఉందని ప్రయాణీకుడికి తెలియచేయడమే గాక, ప్రయాణీకుడు రాజేష్‌కు జెబిఎస్‌కు వెళ్లి బస్‌స్టేషన్ మేనేజర్‌తోపాటు పోలీసుల సమక్షంలో రూ.1.50లక్షలతో ఉన్న బ్యాగ్‌ను అందచేశారు. దీంతో ప్రయాణీకుడు రాజేష్ ఆర్టీసీ సిబ్బంది నిజాయితీకి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసంఘటనపట్ల జనగామ డిపో మేనేజర్ సదరు కండక్టర్ ఎం.రజితను అభినందించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరాహారదీక్షకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య సంఘీభావం

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లాకలెక్టరేట్ ముందు ఏడవ రోజు సమగ్ర శిక్ష అబియాన్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేష్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న దీక్షకు సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బీఆర్ఎస్‌నాయకుల హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు ఐకమత్యంగా నిరసన చేస్తున్నారని, రాష్ట్రంలో ఇరవై వేల ఉద్యోగుల జీవితాలతో రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నారని, చాలీచాలని వేతనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు గడుపుతున్నారని, హైదరాబాద్‌కు వెళ్లి కేటీఆర్‌ను కలిసి అసెంబ్లీ సమావేశాలలో చర్చకు తీసుకుని వస్తామని తెలిపారు. ఇక రేవంత్‌రెడ్డి పరిస్థితి దున్నపోతుమీద నీళ్లుపోసిన చందంగా ఉందని విమర్శించారు. గురుకుల పాఠశాలలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని బీఆర్ఎస్‌వ ఆర్టీ మీ వెంబడి ఉంటుందన్నారు. ఏం సాధించారని విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క హామీకూడా నెరవేరలేదని, ప్రజాసమస్యలపై మాట్లాడే బీఆర్ఎస్ నాయకులు హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిర్బంధాలు, దౌర్జన్యాలతో కాలం వెళ్లదీస్తున్నారని, అసెంబ్లీ సమావేశంలో మీ సమస్యతీసుకుని పోవాలని కేటీఆర్‌కు తెలియచేస్తానని, మీ సమస్యల సాధనకోసం బీఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యమ్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, బీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ఎమ్మెల్యే కడియం లక్ష్యం

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



నియోజకవర్గంలోని ప్రతీఎకరాకు సాగునీరు అందించడమే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి లక్ష్యంఅని జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మరజోడు రాంబాబు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం ప్రతిపంటకు ప్రతిగుంటకు సాగునీరు అందేవిధంగా లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలంలో రైతులకు దేవాదుల నీటిని అందించే పంటకాలువలను గండి పూడ్చుట, చెట్లపొదలను తొలగించుట, పూడికతీసే కాలువను శుభ్రపరచుట జరుగుతున్న కార్యక్రమాన్ని రఘునాథపల్లి మండల నాయకులతో కలిసి జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు సందర్శించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి రఘునాథపల్లి మండల పరిధిలోని జాఫర్‌గూడెం, ఖిలాషాపూర్, దాసన్నగూడెం, మాదారం గ్రామాలవరకు ఉన్న కెనాల్ కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లింగాలజగదీష్ చందర్‌రెడ్డి. జిల్లానాయకులు మేకలనరేందర్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోనాసి క్రాంతికుమార్, మార్కెట్ డైరెక్టర్లు ఎండీ బాషుమియా. బందకుమార్, పిఏసిఎస్ చైర్మన్ బీమలపాటి రవీందర్, డైరెక్టర్ కావటి భాస్కర్ యాదవ్, నాయకులు చెంచు రమేష్. గాదె మహేందర్ రెడ్డి, నీలఆగయ్య, మాజీ ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్‌రెడ్డి, నామాలబుచ్చయ్య, జీడికంటి రాజకుమార్, జిల్లాయువజన నాయకులు లోనే శ్రావణ్. వడ్లకొండ శివప్రసాద్. తాటికొండ వెంకటేష్ యాదవ్, రంగురాజు, బొమ్మెన భరత్, రొయ్యల భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైల్వేక్వార్టర్స్‌లో సోమవారం కొయ్యడ నాగరాజు గృహంలో అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో వేదమంత్రాల మధ్య పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కొయ్యడ మల్లేష్, కన్నెస్వాములు, గురుస్వాములు కూరెళ్ళ వేదకుమార్, పుల్లూరి నరసింహులు, కుమార్, నోముల జనార్దన్, మినుకూరు వెంకటేశ్వర్లు, పేర్ని నర్సింగరావు, పేర్నిలెనిన్, కేమిడీ వీరస్వామి, బడితే రమేష్, చింతకింది సిద్దులు, సప్తగిరి స్వామి, నరేష్‌తోపాటుగా బాంజీపేట, గోవర్ధనగిరి గ్రామాలకు చెందిన స్వాములు ఈ పూజలో పాల్గొన్నారు.

## జిల్లా మహాసభను దిగ్విజయం చేయాలి

*జనగామ టౌన్, డిసెంబరు16 ప్రభాతవార్త :*

ఈనెల 20న హన్మకొండ వడ్డేపల్లి లోని పల్లెరవీందర్‌రెడ్డి భవన్‌లో జరిగే మాదిగ విద్యార్థుల ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను దిగ్విజయం చేయాలని కోరుతూ జనగామ పట్టణంలోని చౌరస్తాలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించగా కరపత్రాలను ఆవిష్కరించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## జీపీసిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

*జనగామ, డిసెంబరు16 ప్రభాతవార్త :*



జీపీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించా లని డిమాండ్‌చేస్తూ జనగామ జిల్లా సీఐటీయు నాయకులు, జీపీ సిబ్బంది జనగామ కలెక్టరేట్‌లో డీపీవోకు సోమవారం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, కనీసం వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, జీవో నెం.60ప్రకారం పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.16,500, కారోబార్ బిల్‌కలెక్టర్‌లకు రూ.19,500లు ఇవ్వాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌లకు రూ.2,2500 చెల్లించాలని, కారోబార్‌లకు బిల్‌కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, జీవో నెం.51ను సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది, సీఐటీయు నాయకులు పాల్గొన్నారు.

## 40క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

*రఘునాథపల్లి, డిసెంబరు16 ప్రభాతవార్త :*



మండలంలోని నిడిగొండ గ్రామ శివారు కుర్మగూడెం సమీపంలో టాటావాహనం ద్వారా తరలిస్తున్న రూ.1.04 లక్షల విలువైన 40క్వింటాళ్ల రేషన్ బియ్యంను పోలీసులు సోమవారం సాయంత్రం పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గొల్లగూడెం మత్రికుంటతండాకు చెందిన టాటా వాహనం డ్రైవర్ ధరావత్ హరికిరణ్ ను అదుపులోకి తీసుకుని రేషన్ బియ్యంలోడుతో ఉన్న టాటా వాహనంను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బియ్యం కొనుగోలు చేసి వాహనంలో తీసుకెళ్లమని చెప్పిన భూక్య అంజనేయులు పరారీలో ఉన్నాడు. బియ్యంను పట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు వీరయ్య, సురేష్ రేషన్ బియ్యంలోడుతో ఉన్న వాహనంను పోలీస్ స్టేషన్కు తరలించగా, ఎస్ఐ నరేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన బూత్ 301 అధ్యక్షులుగా బొజ్జ సుధాకర్

**కేతేపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల చీకటిగూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో నూతన బూత్ 301 అధ్యక్షులుగా బొజ్జ సుధాకర్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు క్రియాశీల సభ్యత్వం ఇంచార్జిమండల వెంకన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వం కన్వీనర్ గద్దం వేణుగోపాల్‌రెడ్డి కో కన్వీనర్ రాచకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు అయితగోని అనిత, మండల ప్రధాన కార్యదర్శి బెజవాడ సతీష్, పిట్టల వెంకట్, గోవనబోయిన కృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలను కళేబరాలకు తరలించడం బాధాకరం

**- బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన కోడెలను కళేబరాలకు తరలించడం బాధాకరమని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు అన్నారు. సోమవారం వేములవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఫొటోలు దిగడంలో ఉన్న శ్రద్ధ రాజన్న ఆలయ అభివృద్ధిలో లేదని విమర్శించారు. కోడెల విషయంలో భక్తుల, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. రాజన్న ఆలయంలో ఇంత జరుగుతున్న ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే మాటిమాటికి ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తున్నారని, కోడెల పోషణను విస్మరించి రైతులకు ఇస్తామని చెప్పడం సిగ్గు చేటని అన్నారు. రాజన్న ఆలయానికి సంబంధించిన 1734 కోడలపై వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించాలని అన్నారు. కోడెల విషయంలో ఎమ్మెల్యే ఒత్తిడి మేరకే



ఆలయ ఈవో ఫిర్యాదు చేయలేదా అని ప్రశ్నించారు. రాజన్న ఆలయానికి ఏటా రూ.119 కోట్లు వస్తే 22 కోట్లు కోడెలతో వస్తున్నాయని, కోడెల ఆదాయంలో కేవలం రూ.2కోట్లు మాత్రమే కోడెల పోషణకు కేటాయిస్తున్నారని మండిపడ్డారు.

# వేములవాడ వార్త




## పల్లె ప్రకృతి పై పట్టింపేది..?

**- నిరుపయోగంగా ప్రకృతి వనాలు**

**- కన్నెత్తి చూడని అధికారులు**

చందుర్తి, 16 ప్రభాతవార్త:





పల్లె ప్రకృతి వనాలపై పట్టింపు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. గత ప్రభుత్వ పాలనలో లక్షలు వెచ్చించి నిర్మించిన పల్లె ప్రకృతి వనాలు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆదరణకు నోచుకోవడం లేదు. చందుర్తి మండలంలో 19 గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పల్లె ప్రకృతి వనాలు నిరుపయోగంగా మారాయి, పల్లె ప్రకృతి వనాలు నిరుపయోగంగా మారడంతో అసాంఘిక కార్యక్ర ˘మాలకు అండగా మారింది, చందుర్తి మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్ కు దగ్గరగా శిఖం భూమిలో ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో సందర్శకులు అటువైపు వెళ్లడానికి ముందుకు రావడం లేదు, పల్లె ప్రకృతి వనాల మెయింటెనెన్స్ లేకపోవడంతో పిచ్చి మొక్కలు, ముళ్ల పోదలతో పెరకపోయాయి, గ్రామపంచాయతీ వారు మెయింటెనెన్స్ పనులు చేపట్టకపోవడంతో పల్లె ప్రకృతి వనాలు నిరుపయోగంగా మారాయి, పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయి, పల్లె ప్రకృతి వనాలను పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సందర్శించిన దాఖలు లేవు, ఇప్పటికైనా పల్లె ప్రకృతి వనాలను అందుబాటులోకి తీసుకువచ్చి మెయింటెనెన్స్ పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు,ఈ విషయమైనా ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్ ను వివరణ కోరగా పల్లె ప్రకృతి వనాల మెయింటెనెన్స్ ఉపాధి హామీ పథకంలో ఉండేదని రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పూర్తి కావడంతో మెయింటెనెన్స్ కాస్త ఇబ్బంది అవుతుందని, గ్రామపంచాయతీ సిబ్బందితో నెలకు ఒకసారి మెయింటెనెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు,

## లింగాల కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణానికి చెందిన రుద్రంగి వాస్తవ్యులు న్యాయవాది లింగాల వెంకటేశ్వరరావు, నారాయణరావు, ప్రసాద్ రావుల తల్లి భారతి దేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, నాయకులు రాఘవరెడ్డి, మహేష్ రెడ్డి, కృపాల్, డాక్టర్ శ్రీనివాస్, ఉప్పులేటి గణేష్, గెంటే ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## మందకృష్ణ మాదిగ సమావేశానికి తరలిరండి

చందుర్తి,డిసెంబర్ 16: ప్రభాతవార్త :



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈనెల 18న జరిగే మందకృష్ణ మాదిగ సమావేశం కు చందుర్తి మండలం నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తర్రే శంకరయ్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో సోమవారం వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుమ్మ రమేష్, లింగంపల్లి అర్జున్, లింగంపల్లి బాబు,రాజు నగేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 40వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్లుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్

చందుర్తి డిసెంబర్ 16 ప్రభాతవార్త:



పెండింగ్ బిల్లుల కోసం చలో అసెంబ్లీకి వెళ్తున్నారన్న సమాచారం మేరకు చందుర్తి మండల తాజా మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు, అసెంబ్లీ సమావేశాల్లో పెండింగ్ బిల్లుల కోసం హైదరాబాద్ కు తరలి వెళ్లేందుకు సిద్ధం కాగా ముందస్తుగా అరెస్టు చేశారు, రాజన్న సిరిసిల్ల జిల్లా సర్పంచుల జేఏసీ కన్వీనర్ దుమ్మ అంజయ్య మాట్లాడుతూ తమపై తీవ్ర ఒత్తిడి చేసి గ్రామాలలో అభివృద్ధి పనులు చేయించి బిల్లులు చెల్లించకుండా తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఆస్తులు అమ్ముకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన తమ బిల్లులు చెల్లించకుండా గత ప్రభుత్వాని కంటే ఎక్కువగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు, ప్రభుత్వం తక్షణమే తమ బిల్లులు చెల్లించాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు,ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చిలుక అంజిబాబు, మ్యాకల పర్శరాములు, నాయకులు సిరికొండ శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, భూమయ్య, బత్తుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. 010 పద్దు ద్వారా ప్రతి నెత వేతనాలు ఒకటవ తేదీనాడు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.మల్లేశం, ఎ.గంగ నర్సయ్య, ఎం.శరత్ బాబు, బి.నర్సయ్య, పి.కవిత, టి.నరేష్, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.రమేష్, ఎ.చంద్రశేఖర్, పి.మనోహర్, జి.బాలేశం, కె.హరిత తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకై సర్వే

చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలం లోని ఎల్లాయిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మంజూరుకై సోమవారం ఇంటింటి సర్వే చేపట్టారు.ప్రజా పాలనలో భాగంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లు,ఇంటింటి సర్వే చేపట్టారు.ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లారు.వారి ఆర్థిక ప్రస్తుతం ఉన్నటువంటి ఇండ్ల వాస్తవ పరిస్థితులు నమోదు చేసుకున్నారు.

## తాజా మాజీ సర్పంచ్ ల జేఏసీ కన్వీనర్ గా అంజయ్య

చందుర్తి డిసెంబర్ 16 ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచ్ ల జేఏసీ కన్వీనర్ గా చందుర్తి మండలం రామన్నపేట గ్రామ సర్పంచ్ దుమ్మ అంజయ్య ఎన్నికయ్యారు, ఎన్నికైన సర్పంచ్ ఆంజయ్య ను చందుర్తి మండల కేంద్రంలో సోమవారం మాజీ సర్పంచులు శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా దుమ్మ అంజయ్య మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లుల కోసం ఉద్యమిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మ్యాకల పర్శరాములు, సిరికొండ శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



మంథని వార్త

# తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ సర్కార్

**-పేర్లు..రూపాలను మార్చడంపైనే సీఎం రేవంత్ దృష్టి**

**-రామగిరి గడ్డపైనే త్వరలో తెలంగాణ వీరవనిత విగ్రహం**

**-ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా శంఖుస్థాపనకు ఏర్పాట్లు**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

రామగిరి ప్రభాతవార్త:



నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షతో సాధించుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ సర్కార్ దెబ్బతీస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గడ్డ రామగిరి గడ్డ అని, ఇక్కడి తెలంగాణ చౌక్ నుంచే సింగరేణి కార్మికులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పుడు జేఏసీ పిలుపునిచ్చినా రామగిరి గడ్డ మీదనుంచే ఈ ప్రాంతానికి తెలంగాణ వాదాన్ని వినిపించారని ఆయన అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనపై దృష్టి పెట్టకుండా పేర్లు,రూపాలను మార్చడంపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాడని ఆయన విమర్శించారు. ఈనాడు తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి రూపు మార్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రూపుదిద్దుతున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం విడ్డూరంగా ఉందని, ఎవరైనా గొప్పగా తయారు చేయాలనే ఆలోచన చేస్తారే కానీ పాత పద్దతి అంటూ తల్లిని కూడా అలాగే చూపించడం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కే సాధ్యమైందన్నారు. ఆనాడు మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన రామగిరి గడ్డపై తెలంగాణ వీర వనిత విగ్రహా ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత చేతుల మీదుగా త్వరలో విగ్రహ ఆవిష్కరణకు శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానప్పుడు ఒక తీరు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకతీరుగా వ్యవహరిస్తోందని, సింగరేణి కార్మికులనుసైతం వంచించి మోసం చేసిందన్నారు. సింగరేణి సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి ముందుకు నడుస్తోందన్నారు. ఒకప్పుడు మంథని ప్రాంతంలో జై తెలంగాణ అనేందుకు భయపడే వాళ్లని, అలాంటి ప్రాంతంలోనే ఆనాడు ఉద్యమ సమయంలో రూపుదిద్దుకున్న తెలంగాణ వీరవనిత, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమానికి తెలంగాణవాదులు, సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు మెదరబోయిన కుమార్ యాదవ్, పట్టణాధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, గాజుల ప్రసాద్ , మాజీ ఎంపిటిసి దర్ముల రాజసంపత్ ,రోడ్డ శ్రీనివాస్, ఏగోలపు మల్లయ్య గౌడ్, మట్ట రాజు, కాటా అనిల్, లడ్డు శ్యామ్, రాచకొండ లక్ష్మణ్, చంటి, సాకేత్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

రామగిరి ప్రభాతవార్త:

పనిగంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తు నటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు సోమవారం నిర్వహించిన అవగాహణ కార్య క్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు, సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిం చడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.



దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, ఇంచార్జ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇంచార్జ మేనేజర్ యం.రమేష్, సీనియర్ పి.ఓ మతీన్ హుస్సేన్, అధికారులు ఎల్.రవిచంద్ర, విక్రమ్, పిట్ సెక్రెటరిలు గంగాధర్, కొమురయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

**- మండల అధ్యక్షుడు జక్కుల మల్లికార్జున్**

ముత్తారం, ప్రభాతవార్త.

పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై నేడు నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది యూనియన్ ముత్తారం మండల అధ్యక్షుడు జక్కుల మల్లికార్జున్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు నెలల నుంచి పంచాయతీ ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాలను పోషించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ, కరెంట్ పనులు చేస్తూ 186 మంది ఇప్పటి వరకు చనిపోయారని, ఇన్సూరెన్స్ సౌకర్యం గానీ, ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని తెలిపారు. దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం జీవో నెంబర్ 51 ద్వారా పడుతున్న ఇబ్బందులపై గత అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు మాట్లాడిన ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని, గత ప్రభుత్వ విధానాలనే ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని అన్నారు.వెంటనే జీవో నెంబర్ 51ని సవరించాలని, బకాయిపడిన వేతనాలను చెల్లించాలని, మండలంలోని పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొని ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎంపిక చేసిన భూముల్లో రైతులు ఎలాంటి పంటలు వేయవద్దు

**- ముత్తారం తహశీల్దార్ సుమన్**

ముత్తారం, ప్రభాతవార్త.

గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి ముత్తారం మండలంలోని గ్రామాల్లో ఎంపిక చేసిన భూముల్లో ఎలాంటి ఎలాంటి పంటలు వేయవద్దని ముత్తారం తహశీల్దార్ సుమన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మండలంలోని 9 గ్రామాలు ముత్తారం, ఓడేడు, కేశనపల్లి, అడవీ శ్రీరాంపూర్, పోతారం, సర్వారం, మైదంబండ, లక్కారం, శుక్రవారం పేటలలో జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణ జరిగిందని, ఈ భూసేకరణకు గాను పరిహారం విషయంలో కలెక్టర్ వద్ద ఆర్బిటేషన్ నిర్ణయించడం జరిగిందని, ఈ ఆర్బిటేషన్ పరిహారం చెల్లింపు ప్రక్రియ సైతం ప్రారంభమైందని, ఈ క్రమంలో రైతులు జాతీయ రహదారి నిర్మాణంకు ఎంపిక చేసిన భూముల్లో ఎలాంటి పంటలు సాగు చేయవద్దని ఆర్డీఓ నుంచి ఆదేశాలున్నాయని తెలిపారు.

జాతీయ రహదారి నిర్మాణంకు ఎంపికైన భూముల రైతులు సహకరించాలని కోరారు.

## యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది

**-ఐఎంఐ సెక్రటరీ అంకరి కుమార్**

మంథనిరూరల్ ప్రభాతవార్త:



యేసుక్రీస్తు మానవులపైన చూపించిన ప్రేమ, త్యాగం వెలకట్టలేనిదని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. సోమవారం మంథని మండలం లోని ఎక్లాస్ పూర్, నెల్లిపల్లి, సూరయ్యపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దాగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్ధన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయరాజు, కలువల శామ్యూల్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, అడిచర్ల కరుణాకర్, నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు

## సిఎం కప్ జిల్లా లెవల్ బ్యాడ్‌మెంటన్ విజేతలు

మంథని – ప్రభాతవార్త:



పాఠశాలల విద్యార్థులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ బ్యాడ్‌మెంటన్ సెలక్షన్స్ సోమవారం మంథనిలో నిర్వహించారు. స్థానిక ఫ్రెండ్స్‌క్లబ్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో అండర్ – 15 బాలుర విభాగంలో టి.మోక్షిత్, ఎం పృధ్వీన్, వి.గౌతంసాయి, ఎ.విశ్వక్‌సేన్, వై. సాయిగణేశ్వర్, అదేవిదంగా బాలికల విభాగంలో ఆరాధ్య, ఎ.వైష్ణవ్‌శ్రీ, ఎం.లిఖిత,ఎం. అభిజ్ఞ, ఎన్.వర్ణిక ఎంపికైనట్లు పిడి కొమురోజు శ్రీనివాస్ తెలిపారు. అదేవిదంగా యోగాసనాల్లో 10–18 సంవత్సరాల విభాగంలో జి.అక్షిత, ఎం. తేజస్వని, జి అక్షిత ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఎం కప్ జిల్లా కమిటీ సభ్యుడు కొమురోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీల్లో పాల్గొంటారని అదేవిధంగా మంగళవారం అండర్–19 విభాగంలో విద్యార్థులకు పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు.అదేవిధంగా యోగసానల్లో సెలక్టర్లుగా ఎ.విజయ్‌కుమార్, ఎండి జావిద్, ఎం.సమ్మయ్య, ఎండి ఖాజాబీ పాల్గొన్నారు.

## భక్తులకు మామిడి మొక్కలు పంపిణి

*కాళేశ్వరం డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మామిడి మొక్కలు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ దర్శనం కోసం వచ్చి పోయే భక్తులు అడవికి నిప్పు పెట్టవద్దని కోరారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో ఆర్ రవి, ఎఫ్ఎస్ఓ ఎమ్ ఆనంద్, ఏ తిరుపతి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్రప్రభుత్వం

మరిపెడ,డిసెంబర్16,(ప్రభాతవార్త): జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామాన్ని ఖూనిచేయాలని కేంద్రప్రభుత్వం యోచిస్తుందని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో సోమవారం నందిపాటి వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలను 23పార్టీలు, 233మంది ఎంపిలు వ్యతిరేకిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడి మొండిగా వ్యవహరిస్తూ కేంద్రప్రభుత్వం బలవంతంగా బిల్లు పాస్ చేయాలని కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. 77స్వతంత్ర భారతావనిలో బిజెపి అధికారంలోకి వచ్చాక పదేండ్ల కాలంలో 100లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. దేశంలో సంపద



సృష్టించిన కార్మికులు మరోవక్క అర్ధాకలితో అలమటిస్తుంటే దేశాన్ని దోచుకున్న 382మంది పెట్టుబడిదారులకు కేంద్రప్రభుత్వం రాయితీ ఇచ్చిందని విమర్శించారు. 77సంవత్సరా రాల కాలంలో బిజెపి, కాంగ్రెస్ విధానాలపై ప్రజలు విసిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కాలంలో మన దేశం మరో శ్రీలంక తరహాలో కమ్యూనిస్టులు, వామపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎంతో దూరంలో లేవన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా పేదోడి ఇంటి కోసం 10లక్షల రూపాయలు కేటాయించి చెల్లిస్తామని ప్రకటించిన కేరళ వామపక్ష ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పినరన్ విజయన్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న, జిన్న లచ్చయ్య, ఉప్పలయ్య, వెంకన్న, కామిండ్ల వెంకన్న, సైదులు, రామ్మూర్తి, మాధవి, ఉప్పలమ్మ, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబాన్ని కించపరిస్తే ఖబడ్దార్

-చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ

చెన్నారావుపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త): స్వార్థం లేకుండా దేశ ప్రజాసేవకై అంకితమైన గాంధీ కుటుంబాన్ని కించపరిచిన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై గురిజాల గ్రామానికి చెందిన జయహో గురిజాల వాట్సాప్ గ్రూపులో అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. జయహో గురిజాల గ్రూపులో అసభ్యకరమైన పోస్టులు పెడుతూ ప్రజలను



ఇబ్బందులకు గురి చేస్తున్న పొదిల కుమారస్వామి అనే వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఎస్ఐ రాజేష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ అన్నా,చెల్లెలు అనే విషయాన్ని మరచి పోవడం సిగ్గుచేటు అన్నారు. దేశానికి అండగా నిలిచే గాంధీ కుటుంబం ప్రాణ త్యాగాలు చేసిందన్నారు. ఇప్పటికైనా వాట్సాప్ గ్రూపులో మరోసారి ఇలాంటి తప్పుడు మెసేజ్లు పెడితే గుణపాఠం తప్పదు అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మండల కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, మండల నాయకులు బొంత శ్రీను, భూక్య సురేష్, సాంబలక్ష్మి, జీవన్ పాల్గొన్నారు.

# సమస్యల సాధనకై గొల్లకురుమలు ఏకం కావాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త): దీర్ఘకాలికంగా ఉన్నటువంటి సమస్యల సాధనకై గొల్ల కురుమల ఏకం కావాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) చెన్నారావుపేట మండల కార్యదర్శి జక్కు రవి అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట, జల్లి, గొల్లపల్లె, చెన్నారావుపేట గ్రామాలలో ఈనెల 19న ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాని జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను గొల్లకురుమల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం



చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి మాట్లాడుతూ నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ సమావేశాలలో గొల్లకురుమల సమస్యల గురించి మాట్లాడి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు కుండే కుమారస్వామి, జక్కు వెంకటేశ్వర్లు, కుండె కట్టయ్య, గుంటి కుమారస్వామి, కుండే రవి, కుక్కల రవి, కుక్కల రాజు, ఆరే మహేందర్, కుక్కల రజనీకాంత్, కుక్కల అజయ్, వద్దే రవి, బట్టమేకల రవికుమార్, బట్టమేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలను పటిష్టం చేయాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త)



గ్రామస్థాయిలో ఉన్నటువంటి బిజెపి బూత్ కమిటీలను మరింత పటిష్టం చేయాలని మండల రిటర్నింగ్ అధికారి తడుక అశోక్ బిజెపి మండల అధ్యక్షుడు దుంకుదువ్వ రంజిత్‌లు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సహాయ రిటర్నింగ్ అధికారి ఎర్ర రాజు, శక్తి కేంద్ర సహయోగ్ మరాటి ఉప్పలయ్య సమక్షంలో బూత్ కమిటి ఎన్నికపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం బిజెపి వేగంగా వ్యాపిస్తుందన్నారు. దానికి తోడుగా బూత్ కమిటీలు సిద్ధం కావాలన్నారు. నేటి యువత అనుకూలంగా పార్టీ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. కాగా 192వ బూత్ అధ్యక్షునిగా ఈదునూరి విజయ్‌కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మద్ది మల్లేష్, కసాని కర్ణాకర్, మామిండ్ల రాజు, బూరుబత్తుల రాజు, గుండ్లపల్లి రాజు, హరీష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

దుగ్గొండి, డిసెంబర్ 16, (ప్రభాతవార్త): ప్రమాదవశాత్తు గీతకార్మికుడు తాడిచెట్టు పైనుండి పడి కుడికాలు విరిగిన సంఘటన సోమవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీపురం గ్రామానికి చెందిన కక్కెర్ల శరత్ అనే గీతకార్మికుడు రోజువారిగా ఉదయం లేచి కాలకృత్యాలు ముగించుకొని తాటివనంకు వెళ్లాడన్నారు. తాటిచెట్టు ఎక్కి గెలగీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి క్రిందపడ్డారన్నారు. వెదమకాలు విరిగిందన్నారు. చుట్టు పక్కల వారు వచ్చి చూసే సరికి కుడికాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారన్నారు. ఈ సందర్భంగా డివిజన్ యూత్ నాయకులు బొమ్మగాని లక్ష్మీకుమార్ మాట్లాడుతూ గీత కార్మికునికి ప్రభుత్వం పదిలక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గౌడ సంఘం నాయకులు తొగరు విద్యాసాగర్, కక్కెర్ల రాంబాబు, తొగరు స్వామి, దేశినేని సదయ్య, మొగిలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

మహబూబాబాద్,డిసెంబర్16,(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. రెండవ రోజు పేపర్-3 పరీక్షకు 7470మంది అభ్యర్థులకు గాను 3806మంది హాజరు కాగా 3664మంది గైర్హాజరైయ్యారు. కాగా ఉదయం 50.95శాతం హాజరైయ్యారు. మధ్యాహ్నం పేపర్-4 పరీక్షకు 7470మంది అభ్యర్థులకు గాను 3803మంది హాజరు కాగా 3667మంది గైర్హాజరైయ్యారు. మొత్తంగా 50.91శాతం సోమవారం పరీక్షకు అభ్యర్థులు హాజరైయ్యారు.

## సమాచార కమిటి సమీక్ష సమావేశం

చెన్నారావుపేట, డిసెంబర్ 16, (ప్రభాతవార్త): సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం మండలంలోని జల్లి గ్రామంలో సోమవారం నిర్వహించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్‌రెడ్డిల అధ్యక్షతన పలు అంశాలపైన చర్చించారు. వచ్చే ఏడాదిలో కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలు మండలాల వారిగా కమిటీల ఏర్పాటుపై చర్చించారు. అలాగే సమాచార హక్కు చట్టం ద్వారా అందే సేవలతో పాటు ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుతో పాటు మరికొన్ని అంశాలపైన వారు సుదీర్ఘంగా సమీక్షలో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి పూర్ణకుమార్, యూత్ కన్వీనర్ సాదబోయిన రాజు, న్యాయవాది, రహిమోద్దిన్, ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, పూస సుదర్శన్, నాగరాజు, జాటోతు యాకుబ్, మండల అధ్యక్షుడు చెలుకలపల్లి రాజు, గుగులోతు అమ్మనాయక్, అమరేందర్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు దావఖానలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, డిసెంబర్ 16, (ప్రభాతవార్త): ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేసి ముందుగా బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. రాకేష్, సిహెచ్‌వో సలోమి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఏఎన్ఎంలు ప్రభావతి, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, సరళ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం

బయ్యారం,డిసెంబర్16,(ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, బయ్యారం సొసైటి డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డిలు అన్నారు. మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యల సహకారంతో మంజూరైన రూ.26వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం అన్నారు. బయ్యారం మండలంలోని కొత్తపేట ఎస్సీకాలనీకి చెందిన కదారి రాకేష్‌కు రూ.9500, గంధంపల్లి బిసి కాలనీకి చెందిన పల్లెపర్తి లక్ష్మీకి రూ.16వేలు సిఎం సహాయనిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగావతి గోపాల్, బొమ్మకంటి రాంబాబు, బోడ సాయికృష్ణ, కొల్లిపాక రవి, పుల్లూరి బాలరాజు, ధార రఘుపతి, ఉల్లోజు సైదులు, మాచర్ల సుక్కయ్య, మరికంటి శ్రీను, గుగులోతు మహేష్ పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో పూజలో పాల్గొన్న పద్మాబాయి

మహబూబాబాద్,డిసెంబర్16,(ప్రభాతవార్త): మహబూబాబాద్‌లోని అయ్యప్ప ఆలయంలో స్వాములు గత 45రోజులు కఠోర దీక్ష చేసి ఇరుముడి కార్యక్రమంలో సేవాలాల్ సేనరాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయి హాజరైయ్యారు. శబరి వెళ్లే స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నర్సింహనాయక్, యాకన్నస్వామి, గంట స్వామి ఉపేందర్, కత్తిస్వామి అనిల్, కన్నెసాములు ఉన్నారు.

### కాంపల్లి పాఠశాల పదోతరగతివిద్యార్థులకు 15వేల వితరణ

కురవి,డిసెంబర్16,(ప్రభాతవార్త): మండలంలోని కాంపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదొవ తరగతి విద్యార్థులకు కర్ణాటక రాష్ట్రంలో ఐజిగా పనిచేస్తున్న బానోత్ రమేష్ విద్యార్థుల స్టడీ అవర్స్, స్నాక్స్ కొరకు రూ.15వేలు విరాళంగా అందజేయగా వారి తండ్రి రామోజి సోమవారం ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎం శ్రీలత, గ్రామ పెద్దలు రమేష్, అర్జున్‌చౌహాన్, వెంకన్న, విజయలక్ష్మి, సురేష్‌బాబు, మేరిశిల, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్2 పరీక్షలు

మొదటి పేజి తరువాయి..

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో ఆది, సోమవారాల్లో నిర్వహించిన గ్రూప్2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 56 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 26,977 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటిరోజు 13,273 మంది హాజరయ్యారు. రెండో రోజు ఉదయం 12,930 మంది,మధ్యాహ్నం 12,922 మంది పరీక్షలు రాశారు. జెడ్పీ కార్యాలయంలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలను రూట్ల వారీగా పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు తరలించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జి పవన్ కుమార్, డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ విజయ్ కుమార్, ఆర్ఐ సురేష్ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ సీలు తీశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు వరలక్ష్మి , సతీష్, కలెక్టరేట్ సూపరింటేడెంట్ కాళి చరణ్ తదితరులు పాల్గొన్నారు



# పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**- రెండో రోజు ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 2 పరీక్షలు**

**- భారీ బందోబస్తు మధ్య జవాబు పత్రాల తరలింపు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగిన గ్రూప్ 2 పరీక్షలు రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో చేయగా, రెండు రోజులు ప్రశాంత వాతావరణంలో 66 పరీక్ష కేంద్రాల్లో కొనసాగాయని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను సిపి స్వయంగా పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల లోపల పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ఫోన్లను లోపలికి తీసుకు పోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి పంపాలని, కమిషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది, ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర పోలీసు అధికారులు ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం, అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూంలకు తరలింపునకు ఆర్మ్డ్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ తదితరులున్నారు.




# గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించిన సిపి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని గ్రూప్ 2 పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు పలు పరీక్ష కేంద్రాలను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్వయంగా సిపి పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల లోప, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ఫోన్లను లోపలికి తీసుకు పోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి పంపాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉందని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది, ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర పోలీసు అధికారులు ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం, అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూంలకు తరలింపునకు ఆర్మ్డ్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి తెలిపారు. రాష్ట్ర జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షలు కమిషనరేట్ పరిధిలో మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా జరిగాయని, రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కమిషనరేట్ పరిధిలోని 66 పరీక్ష కేంద్రాల్లో కొనసాగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ తదితరులున్నారు.



## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన ధనుర్మాస పూజలు

**నెల రోజుల పాటు తిరుప్పావై పాశురాలు**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయం, శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయం, శ్రీ గీతామందిర్ ఆలయం, చెన్న కేశవ స్వామి ఆలయాలలో సోమవారం ఉదయం 5గంటల నుండి ఎక్కడ చూసిన ధనుర్మాస వ్రత కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్దలతో ప్రారంభమయ్యాయి. ఈ నెల 16వ తేది నుండి జనవరి 13వ తేది వరకు, నిత్యం ఆలయాలలో తిరుప్పావై పాశురాలను బ్రాహ్మణులు భక్తులకు గోదాదేవి శ్రీమన్నానారయుణిన్ని పూజించిన విధానాన్ని భక్తులకు బ్రాహ్మణులు వివరిస్తారు. ఈ పవిత్ర ధనుర్మాసంలో శ్రీ మహావిష్ణువును సేవించి తరించాలని, స్వామి వారి కథలు వినాలని, సంకీర్తనలు ఆలపించాలని, ఆలయ ప్రధానార్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు భక్తులకు వివరించారు. ఈ తిరుప్పావై పాశురాలు 30 పాశురాలు ఉంటాయని, అది ద్రావిడ సాహిత్యంలోనే మకుటాయామానంగా నిలుస్తుందని, " తిరుపల్లాండ్ " చదువు సంధ్యలను కాదని, జీవితంతం తులసి మడి సాగుచేస్తూ, మాలలుకట్టి, శ్రీ మహావిష్ణువును ఆరాధించిన పిరియల్వార్ నోటి నుండి జాలు వారిన ఆ మంగళ శాసనం నయన మనోహరుడు సుందరుడైన విష్ణువుకు దిష్టితగలొద్దని భక్తుడే ఆశీర్వదిస్తూ, ఆలపించిన ఈ తిరుప్పావై భక్తులకు ఈ ధనుర్మాసంలో ఎంతో ఆనందాన్ని కలిగిసు_ందని హరికృష్ణమాచార్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని విశ్వేశ్వర స్వామి ఆలయం (బొమ్మల గుడి)లో ధనుర్మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అన్నపూర్ణసేవా సమితి, భవాని భజన మండలి ఆధ్వర్యంలో కోటిశివ పంచాక్షరి మంత్రజపాన్ని ప్రారంభించారు.. ఓం నమ: శివాయ అనే జప మంత్రాన్ని ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ ప్రారంభించారు. ఈ కోటి నామస్మరణ లోక కళ్యాణార్థం కోసం ఈ నెల 16 నుండి 7 మార్చి 2025 వరకు కోటి జపం పూర్తి చేయాలని భక్తులు సంకల్పించడంతో, ఈ మహా కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ అప్పయ్య



**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య సోమవారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో డాక్టర్ అప్పయ్య ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలతో పాటు ల్యాబొరేటరీ, ఫార్మసీ, థియేటర్, వార్డు రూం, ఓపీడీని పరిశీలించారు. తనిఖీ అనంతరం డాక్టర్ అప్పయ్య భీంపల్లి ఆయుష్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఉప్పల్ ఆయుష్ హెల్త్ సెంటర్ నిర్మాణాన్ని, పరిసరాలను కూడా ఆయన పరిశీలించారు. డా. అప్పయ్య ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రోగులకు అందించే సేవలపై, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, ఇతర వ్యాధుల వివరాలతో సహా సమాచారాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భీంపల్లి, గుండేడు, ఉప్పల్ ఆయుష్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**- అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ - 79 దరఖాస్తుల స్వీకరణ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 79 దరఖాస్తులు అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సిరిసిల్ల, వేములవాడ వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 17 ఫిర్యాదులు స్వీకరణ**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ అఖిల్ మహజాన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.

